ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 12, నవంబర్ 2025 16 పేజీలు





## విద్యతోనే పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

16వ పేజీలో...



# ఈ ఏడు కూడా.. యేరు పండుగ

- భక్తులు ఆధ్యాత్మిక, ప్రకృతి రమణీయత నడుమ బస చేసేందుకు ఏర్పాట్లు
- తెప్పోత్సవం నాడు భారీ నృత్య ప్రదర్శన
- మన దగ్గర దొరికే ఉత్పత్తులు విదేశాలకు వెళ్లేలా చర్యలు
- భక్తి స్ఫూర్తితో జై శ్రీరామ్ నామ ఇటుకల తయారీ
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త : గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా యేరు పండుగ మరిన్ని సదుపాయాలతో ఏర్పాటు చేయనున్నట్లు, ఈ అంశంలో పర్యాటకులు, స్థానికులు ఎటువంటి సందేహాలు పెట్టుకోవద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విచ్చేశారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న కలెక్టర్ కు దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి కే.దామోదర్ రావు దేవస్థానం మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా కలెక్టర్ ధ్వజ పీఠాన్ని దర్శించు కుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ సందర్భంగా అర్చక స్వాము లు భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ప్రాసస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహణాధికారి కే.దామోదరరావు శాలువాతో సత్కరించి శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాద్ అని అందజేయగా... వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం జై శ్రీరామ్ నామ అచ్చుతో ఇటుకలను తయారు చేయుటకు అవసరమైన ప్రత్యేక మోల్డ్‌లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బెంగళూరులో ప్రత్యేకంగా తయారు చేయించి దేవస్థానం కు చేర్చారు. 2వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో.. ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టులు మృతి
- కొనసాగుతున్న కాల్పులు
- హిడ్మా తల్లిని కలిసిన ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ

చర్ల,నవంబర్ 11,( ప్రభాతవార్త ) : చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టు లే లక్షంగా విశృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది.నేషనల్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు నక్సల్ తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి.కాల్పుల్లో నలుగురు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు తెలుస్తుంది.ఎన్ కౌంటర్ ప్రాంతంలో అగ్ర నాయకులు ఉన్నట్లు తెలిసింది.అయితే ఎన్ కౌంటర్ పై పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా ధృవీకరించలేదు..

2వ పేజీలో...



# కరిశిలబోడులో దారుణం

- ప్రమాదవశాత్తు బస్ చక్రాల కింద పడి పసి బాలుడు మృతి



చంద్రుగొండ, ప్రభాతవార్త : చంద్రుగొండ మండలం వెంకట్యతండా గ్రామపంచాయతీ కరిశిల బోడు గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు ప్రవేట్ పాఠశాల బస్సు చక్రాల కింద పడి పసి బాలుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. 2లో...

- కరిశలబోడు గ్రామాన్ని కమ్మే సిన విషాదఛాయలు..
- మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

# డుమ్మా టీచర్లకు చెక్

2లో...

- పాఠశాలలో ఉపాధ్యాయులకు ఫేస్ రికగ్నేషన్ యాప్
- హాజరు పక్కాగా ఉండేలా విద్యాశాఖ చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అడుగులు
- ముఖ హాజరుతో ఉపాధ్యాయులకు పెరుగుతున్న జవాబుదారీ తనం

ఏన్కూరు, ప్రభాతవార్త

పాఠశాలలకు రాకుండా..విద్యార్థులకు పాఠాలు బోధించకుండా విధులకు గైర్హాజర్ అవుతున్న ఉపాధ్యాయులను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.ఉ పాధ్యాయుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టింది.ఇందుకోసం పేస్ రికగ్నేషన్ అ టెండెన్స్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఈ మేరకు రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి.విద్యాశాఖ కార్యాలయాలలో ఉద్యోగులు.. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పా టించే విధంగా హాజరును వారే నేరుగా ఆన్లైన్లో నమోదు చేసుకునేలా యాప్ ను తీ సుకొచ్చింది.సంబంధిత ఉద్యోగి సెల్ ఫోన్ లోనే టీజీ ఎఫ్ ఆర్ ఎస్ అనే యాప్ ను డౌన్లోడ్ చేసి వారి హాజరు నేరుగా ఆన్లైన్లో పంపించేందుకు ఏర్పాటు చేస్తుంది.

## ఈ యేడు కూడా యేరు పండుగ

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధిత సీఎస్ఈబి మిషన్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్ అచ్చు ఉన్న ఇటుకలను తయారు చేయే విధంగా కార్యాచరణను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సూచనలను కలెక్టర్ ఈవో భద్రావలం, ఆలయ సిబ్బందికి అందించారు. చివరిగా పాత్రికేయులతో... భద్రాచలం పట్టణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని కేంద్ర బృందం పరిశీలించి అభినందించడం శుభ పరిణామమని, ఆసుపత్రిలో మరిన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అదేవిధంగా ఎస్పీవో ద్వారా వ్యవసాయంలోని మెలకువలపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, భద్రాచలం దుమ్ముగూడెం, బూర్గంపహాడ్ మండలాల్లో లభ్యమయ్యే వ్యవసాయ ఉత్పత్తులు దేశ విదేశాలకు ఎగుమతి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి మంచి ఆదరణ లభించిందని, మరికొన్ని అధునాతన సౌకర్యాలతో పర్యాటకులను మెప్పించేలా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కొందరు పర్యాటకులు స్మశాన వాటిక పక్కన ఏర్పాటు చేశారని కొంత కలత చెందారని, ప్రతి ఊరిలోనూ స్మశానాలు ఉంటాయని, వారి కలతను పరిగణలోకి తీసుకొని ఒకపక్క ఆధ్యాత్మిక శోభ.... మరోవక్క ప్రకృతి అందాలు.... గోదావరి పరవళ్ళు...

పులకరింపజేసేలా మంచి స్థలాన్ని సందర్శించి చేస్తామని, స్థలం కొరత ఉంటే అదే స్థలంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతామని వెల్లడించారు. ఏరు పండుగ కార్యక్రమంలో గుడారాలలో ఆదివాసీల వంటలకు సంబంధించిన స్టాల్స్, ప్రకృతి ద్వారా లభించే సహజ సిద్ధ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తెప్పోత్సవం రోజు గోదావరి నది వద్ద పేరు గాంచిన నాట్యచారులతో భారీ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కలెక్టర్ వెంట భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

**హిడ్మా తల్లిని కలిసిన ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ ఒకట బెటాలియన్ కమాండర్ మావోయిస్టు అగ్రనేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిఘా వర్గాల కళ్లుకప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ నేత మడివి హిడ్మ ఇలాక ( పువ్వర్తి ) గ్రామంలో ఛత్తీస్‌గఢ్ హోంశాఖ మంత్రి విజయ్ శర్మ పర్యటించారు.ముందుగా పువ్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపులో ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకున్న ఆయన అక్కడ అధికారులతో సమావేశం అయిన అనంతరం సమీపంలోని హిడ్మా ఇంటికి చేరుకున్నారు. అక్కడ హిడ్మా తల్లితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆమె యోగ క్షేమాలను తెలుసుకున్న ఆయన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామస్తులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగితెలుసుకున్నారు.అనంతరం హిడ్మా తల్లితో గ్రామస్తులతో కలిసి భోజనం వేసారు.హిడ్మా లొంగిపోవాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు సమాచారం.

**లొంగిపో... బిడ్డా**

మావోయిస్టు అగ్రనేత హిడ్మా పోలీసులకు లొంగిపోవాలని హిడ్మా తల్లి హోం మంత్రి విజయ్ శర్మ సమక్షంలో వేడుకుంది..ఉద్యమ బాట విడి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కలిసి జీవిద్దామని వేడుకున్నట్లు తెలిసింది.

## కరిశిల బోడు గ్రామంలో దారుణం

**(మొదటి పేజీ తరువాయి..)**



వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామపంచాయతీ కరిశల బోడు గ్రామానికి రోజు మాదిరిగానే జూలూరుపాడు మండలంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల కి చెందిన స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకునే అందుకు మంగళవారం ఉదయం గ్రామానికి చేరుకున్న బస్సు విద్యార్థులను ఎక్కించుకొని వెళ్లే క్రమంలో అదే గ్రామానికి చెందిన భూక్య ద్రాక్షిత్ (18 నెలలు) ఇంటి ముందు ఆడుకుంటూ బస్సు కిందికి వెళ్లడంతో అది గమనించని బస్సు డ్రైవర్ ముందుకి బస్సుని పోనీయడంతో బస్సు చక్రాలు ద్రాక్షిత్ తలపై ఎక్కి పోవడంతో బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పటివరకు తల్లి వెంటే ఆడుకుంటూ రెప్పపాటులో బయటికి వచ్చి బస్సు చక్రాల కింద పడి కన్నుమూశాడు అన్న వార్త విన్న తల్లి అఖిల కొడుకుని ఎత్తుకొని బోరున విలపించింది. పోలీసులకు సమాచారం తెలియడంతో స్థానిక ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించి ద్రాక్షిత్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

కరిశలబోడుగ్రామానికి చెందిన భూక్య గోపికి గానుగపాడు గ్రామపంచాయతీ అన్నారం తండా గ్రామానికి చెందిన అఖిలతో గత ఏడు సంవత్సరాల క్రితం వివాహం వీరికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి కవలలు జన్మించారు. కాగా కుమారుడు మృతిచెందడంతో ఆ కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## దుమ్మా టీచర్లకు చెక్..

**(మొదటి పేజీ తరువాయి..)**

గత ఏ దాది నుంచి రికగ్నేషన్ యాప్ను ఉపయోగించి పాఠశాలల్లో విద్యార్థులు హాజరు శాతాన్ని నమోదు చేస్తున్నారు.

**ఫేస్ రికగ్నేషన్ యాప్ ఇలా..**

మండలంలో మొత్తం ప్రాథమిక పాఠశాలలు 34..ప్రాథమిక ఉన్నతపాఠశాలలు 08.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు10..ఉన్నాయి.ఈపాఠశాలల్లో మొత్తం సుమారు 200 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.ఈ పాఠశాలల్లో 2,373 మంది విద్యార్థిని వి ద్యార్థులు చదువుకుంటున్నారు.ఉద్యోగుల సమయపాలనకు కొత్తగా ప్రవేశపెట్టిన టీజీ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను సంబంధిత ఉద్యోగి స్మార్ట్ ఫోన్ లో డౌన్లోడ్ చేస్తారు. మొదటి గా ఉద్యోగి వివరాలతో రిజిస్టర్ చేసుకొని లాగిన్ కావాలి.యాప్ ఇన్స్టాలే షన్ సమయంలో సంబంధిత కార్యాలయము.. పాఠశాల ఆవరణ లాంగిట్యూడ్.. లాటి ట్యూడ్లను టెక్నీషియన్ అప్లోడ్ చేస్తారు.ఒక్కసారి లాగిన్ అయిన తర్వాత యాప్ నిరంతరముగా వినియోగించవచ్చు.ఇక ఉద్యోగి ఉదయం నిర్దేశిత సమయా నికి కార్యా లయంలోకి వచ్చిన తర్వాత యాప్ ఓపెన్ చేసి క్లాక్ ఇన్ అనే ఆప్షన్ పై నొక్కితే సదరు ఉద్యోగి వచ్చిన సమయం ఆన్లైన్ లో సంబంధిత అధికారికి చేరు తుంది.ఆఫీసులో పని సమయం ముగిసిన తరువాత క్లాక్ అవుట్ అనే ఆప్షన్ పై టచ్ చేస్తే ఉద్యోగి కార్యాలయాన్ని..విడిచి వెళ్లే సమయాన్ని..పని చేసిన గంటలను లెక్కించి తిరిగి సంబంధిత పర్యవేక్షణ అధికారి ఆన్లైన్లో చేరుతుంది.

**ఉత్తమ బోధనమే లక్ష్యంగా..**

ప్రభుత్వం పాఠశాలలో..ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదన్న ఫి ర్యాదులు ఉన్నాయి.చాలామంది పనిచేస్తున్న చోట నివాసం ఉండకుండా దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ స్కూలుకు వేళకు చేరుకోవడం లేదు.ప్రధానో పా ధ్యాయులు..ఉపాధ్యాయులు పరస్పరం సహకరించుకుంటూ విధులకు హాజరు కా కుండా మరుసటి రోజు రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.పా ఠశాలలకు ఉపాధ్యాయులు దుమ్మా కొడుతున్నారని ఆరోపణలు రావడంతో ఫేస్ రి కగ్నేషన్ హాజరు నమోదు అమల్లోకి తెచ్చింది.

**ముఖ హాజరు ఉండాల్సిందే : ఏన్కూరు ఎంఈఓ ఎన్.వి.ఎన్.వాసవి దేవి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలవుతున్న ముఖ హాజరు విధానం ఉపా ధ్యాయులకు కూడా అమలు చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి.ఫేస్ రికగ్నేషన్ విధా నంతో జవాబు దారితనం పెరుగుతుంది.ఉద్యోగులు సమయపాలన పాటించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు ముందస్తుగానే చేరుకుంటే విద్యార్థుల హాజరు అదే స్థాయిలో పెరుగుతుంది.సాంకేతిక లోటుపాట్లను సవరించి పగడ్బందీగా అన్ని ప్రభు త్వ విద్య సంస్థల్లో.. కార్యాలయాలలో వర్తింపజేయాలి.బోధన..బోధ నేతర సిబ్బంది కి ఫేస్ రెకగ్నేషన్ యాప్ తో అటెండెన్స్ విధానము ఉండాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయంతో ఉపాధ్యాయులు దుమ్మాలకు ఆలస్యానికి చెక్ పడుతుంది.

## పామా ఆయిల్ సాగు.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

**డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి**



**తిప్పర్తి నవంబర్ ll ప్రభాతవార్త** తక్కువ పెడబడులతో అధిక లాభాలు అందించి ఆర్థిక ఎదుగుదలకు కారణమయ్యే ఆయిల్ పామ సాగుకు రైతులు ముందుకు రావాలని డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కల్పించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ వారి సాంకేతిక సహకారంతో అందిస్తున్న సాగు రాయితీ పై రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్ పామ మొక్క కేవలం 20 రూపాయల చొప్పున రైతులకు అందించబడుతుందని అన్నారు. పంట సాగు మరియు ఎరువుల నిమిత్తం ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం 16,800 వ ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయబడు తుందని తెలిపారు. బిందు సేద్యం ద్వారా అర్హులైన రైతులకు 80 శాతం నుండి 100!! రాయితీ విలువైన బిందు సేద్యం పరికరాలు అందించ బడుతుందని అన్నారు. రైతులు ప్రభుత్వ విచ్చే రాయితీలను సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు. చింతకుంట్ల రవీందర్ రెడ్డి. తిప్పర్తి మండల వ్యవ సాయ అధికారి సన్నీ రాజ్ . పిఏసిఎస్ సీఈవో బిక్షమయ్య. అవినాష్ రెడ్డి .ఉద్యాన శాఖ అధికారులు. సుదర్శన్ రెడ్డి. గుండు శ్రీనివాస్. గుర్రం శ్రీనివాస్ రెడ్డి. వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి క్విజ్‌లో చిన్నకాపర్తి విద్యార్థినిల ప్రతిభ

**విద్యార్థినిలను సన్మానించిన ఎంఈవో సైదానాయక్**



**చిట్యాల రూరల్, నవంబర్ ll, ప్రభాతవార్త :** తెలంగాణ స్కిల్స్, అకాడమిక్ అండ్ ట్రైనింగ్ (టీసాట్), టీఎస్‌జీహెచ్ఎంఎ ఆధ్వర్యంలో వార్షిక విద్యార్థుల పోటీలు 2025లో భాగంగా మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రశ్నోత్తర (క్విజ్) పోటీల్లో చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీలలో హెచ్చు శ్రీవిద్య (పదో తరగతి), వలిగొండ నర్మద (తొమ్మిదో తరగతి) మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి జీకే పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి పానుగోత్ సైదా నాయక్ విద్యార్థినిలను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనూ విజయం సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలకృష్ణ, నయీముద్దీన్, ఆశ్రఫ్ అలీ, మాధవి, రేవతి, సాయి బాబా, చంద్రశేఖర్, అబ్దుల్ గఫ్ఫార్, శ్రీలత, నవ్య, శిరీష పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ.

**చిట్యాల, నవంబర్ ll, ప్రభాతవార్త**

చిట్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వార్షిక తనిఖీని నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది విధి నిర్వహణ, కార్యనిర్వహణ పద్ధతులు, రికార్డుల సంరక్షణ, స్టేషన్ శుభ్రత వంటి అంశాలను ఆయన సమీక్షించారు. పోలీసు అధికారులకు తగిన సూచనలు అందించారు.అనంతరం వార్షిక నివేదికలు, కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ కె. నాగరాజు, ఎస్ఐ ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోళ్ళు చేయండి

## కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

*తల్లాడ, నవంబర్ 11, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం, ధాన్యం మిల్లు, నూతనకల్, మల్సూరుతండాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. తల్లాడలో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు





చేస్తుండగా తేమ శాతం అధికంగా ఉండటంతో సిసిఐ అధికారులు కొనుగోలు చేయకుండా ఉండటంతో జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా అధికారుల చేత పత్తి తేమ శాతాన్ని తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు చేసే సమయంలో మార్కెట్ సిబ్బంది ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కొనుగోళ్ళను పరిశీలించి, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులతో కూడా మాట్లాడి సిసిఐ అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం వెంకట పద్మావతి రైస్‌మిల్లులో ధాన్యం దిగుమతి, ట్రక్ షీట్ల నమోదును పరిశీలించి, మిల్లు యజమాని జవ్వాజి నగేష్‌తో మాట్లాడారు. అలాగే నూతనకల్, మల్సూరుతండాల్లో ఐకెపి సిబ్బందితో సమీక్ష నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎస్ఓ చందన్ కుమార్, డిఎం శ్రీలత, వైరా మార్కెట్ కమిటి కార్యదర్శి మోసినా సుల్తానా, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏపిఎం జి. రవికుమార్, గిర్దావర్లు ఖాజా మొహినుద్దీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### బస్వాపురంలో ఫెర్టిలైజర్స్ షాప్ యజమానిపై కేసు నమోదు..?

తల్లాడ, నవంబర్ 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని బస్వాపురం గ్రామానికి చెందిన ఫెర్టిలైజర్స్ షాప్ యజమానిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదనట్లు తెలిసింది.



నెల రోజుల క్రితం దుకాణంలో ఓ కంపెనీకు సంబంధించిన క్రిమీ సంహారక మందులను పోలీన నకిలీ మందులను విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు రాగా విచారణ జరిపిన అనంతరం నకిలీవని తేలడంతో కంపెనీ ప్రతినిధులు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## ఆకస్మికంగా రోడ్డుపైకి వచ్చిన అడవి పంది..

# ఆటోను ఢీ కొట్టిన అడవి పంది పలువురికి గాయాలు...

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

అనుకోకుండా ప్రధాన రోడ్డుపైకి అడవి పంది రావడంతో ఆటో బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. లక్ష్మీదేవిపల్లి మండలంలోని సింగరేణి బంగ్లోస్ ఏరియా సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఓ ఆటోను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలైనవి. జనగాం కి చెందిన నలుగురు వ్యక్తులు భద్రాచలం



దైవ దర్శనం చేసుకుని తిరిగి భద్రాచలం నుండి జనగాం వెళ్లేందుకు కొత్తగూడెం సింగరేణి ట్రైన్ వెళ్లేందుకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ కి వస్తున్నారు. ఈ క్రమంలో సింగరేణి బంగ్లోజ్ ఏరియా సమీపంలో ఓ అడవి పంది వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ఆటో పడిపోయింది గాయపడిన నలుగురిని హాస్పిటల్ కి తరలించారు. ఈ సంఘటనలో అడవి పందికి సైతం గాయాలైనాయి. దీంతో ఫారెస్ట్ అధికారులు అడవి పందికి ప్రథమ చికిత్స నిర్వహించి అడవిలో వదిలేసినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## అక్రమ మట్టి టిప్పర్ పట్టివేత

*కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవా*

కల్లూరు మండల పరిధిలోని వెన్నవల్లి గుట్ట నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న గ్రావెల్ టిప్పర్ ను మంగళవారం చేశారు. సీజ్ చేసి డ్రైవర్, లారీ ఓనర్ దొడ్డి రాజేష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేని ఎలాంటి తోలకాలను అడ్డుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. మండలంలో అక్రమంగా యదేచ్ఛగా తోలుతున్న మట్టి తోలకాలను అడ్డుకొని కేసులు నమోదు చేస్తామని వారు పేర్కొన్నారు.



# బీసీల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 11, ప్రభాత వార్త :*

బీసీల సామాజిక,ఆర్థిక, రాజకీయ భద్రత దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు వంటి బీసీలకు ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ హక్కు ల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. బీసీ డిక్లరేషన్ కు రెండేళ్లు నిండిన సందర్భంగా హుజూర్ నగర్ లో బీసీ హక్కుల సాధన సమితి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ల సంయుక్త ఆధ్వర్యం లో జ్యోతిరావు పూలే విగ్రహం ముందు నల్ల కండువా లు ధరించి నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడు తూ గత శాస నసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామా రెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి నేటికి రెండేళ్లు పూర్తయిందని ఇచ్చిన హామీల అమలు



చేసేందుకు అఖిలపక్ష బీసీ సంఘాలతో తెలంగాణ సీఎం సమావేశం ఏర్పాటు చేసి బీసీ నేతల సూచనలు సలహాల తో అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకులు ప్రభుత్వాలు ఎన్ని మారిన జెండాలు మారిన బీసీల కు ఒరిగింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షు డు ధూళిపాళ శ్రీనివాస్ మాట్లా డుతూ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే పార్టీలు పాలకులు చూస్తున్నారే తప్ప వారి సంక్షేమం అభివృద్ధి పట్టడం లేదన్నారు. దేశంలో శక్తివంతమై న బీసీ యువతకు ఉపాధి ఉద్యో గ అవకాశాలు పెంచాలని డి మాండ్ చేశారు. పట్టభద్రులైన ప్రతి బిసి యువతీ యువకులకు 10 లక్షల రూపాయల వడ్డీ లేని బ్యాంకుతో సంబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా రుణాలు అందించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో రైతు బజార్ మాదిరి బీసీ బజార్ లను ఏర్పాటు చేసి బీసీ వర్గాలలోని చేతివృత్తుల వారికి ఉచితంగా దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల బీసీ నాయకులు ఎల్లా వుల రాములు,కంబాల శ్రీనివాస్, జడ శ్రీను, ఛీకూరి అశోక్ మేకల సైదయ్య అమరారపు పున్నయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొత్తూరి బ్రహ్మాచారి, కర్నే కృష్ణ, శెట్టి శ్రీని వాస్ జక్కుల.రమణ వేముల అఖిల్, రావి నూతల ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి నందు ప్రమాదవశాత్తు ఓ ఇల్లు విద్యుత్ షార్ట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. బాధితురాలి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన సుభద్ర అనే మహిళ నివాసంలో మంగళవారం అకస్మికంగా మంటలు వ్యాపించాయి. దీంతో ఇంట్లో ఉన్న వస్త్రాలు, నిత్యవసర సరుకులు, రూ.30 వేల నగదు మంటలలో అహుతైయ్యాయి. స్థానికులు గమనించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. లేని పక్షంలో మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొన్నారు. నగదు తో పాటు వివిధ నిత్యవసర సరుకులు, వస్త్రాలు, వస్తువులు అన్ని కలిపి దాదాపు రూ.70 వేల కు పైగా నష్టపోయినట్లు బాధితురాలు పేర్కొన్నారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని బాధితురాలు సుభద్ర వేడుకుంటున్నారు.

## ఊటవాగు అటవీ ప్రాంతం లో నెమళ్లను స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు

### వైద్య పరీక్షల అనంతరం ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అధికారులకు అప్పగింత

*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

మద్దు లపల్లి దట్టమైన ఊటవాగు అటవీ ప్రాం తంలో గొత్తి కోయలు సాగు చేస్తున్న పో డు భూముల వద్ద మంగళవారం మూ డు నెమలి పిల్లలను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. ఊట వాగు సమీపంలో పోడు భూముల్లో గుత్తి కోయలకు మూడు నెమ లి పిల్లలు



కనిపించడంతో వెంటనే వారు తాళ్లగూడెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి. శిల్ప కు సమాచారం అందించారు. ఆమె బీట్ ఆఫీసర్లు ఎం.నాగరాజు,బి.గాంధీ ప్లాంటేషన్ ఆఫీసర్ సతీష్‌తో పాటు సిబ్బందితో కలిసి వెళ్లి వాటిని స్వాధీనం చేసుకున్నా రు. వాటిని కామేపల్లి పశు వైద్య శాలకు తరలించారు.అక్కడ వాటికి పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు వైద్య పరీ క్షలు నిర్వహించారు. ఉన్నతా ధికారుల సూచనల మేరకు నెమలి పిల్ల లను ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అధికారులకు అప్పగించారు.తమకు లభించిన నెమలి పిల్లలు ఆరోగ్యం గా ఉన్నాయని వాటికి వైద్య పరీక్షలు నిర్వ హించినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి.శిల్ప తెలిపారు.తాళ్ల గూడెం సెక్షన్ ఊట్కూరు నార్త్ బీట్ సిబ్బంది పా ల్గొన్నారు.

## అందెశ్రీ కి కొత్తపల్లి ఘన నివాళులు

*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత,సహజ కవి అందెశ్రీ కి ఖమ్మం జిల్లా రచయితలు, కవులు మంగళవారం ఘనంగా నివాళు లర్పించారు.కొత్తపల్లి శేషు,కొత్తపల్లి కృష్ణా రావు,లెనిన్ శ్రీనివాస్,బుక్కా సత్యనారా యణ, పోతగాని సత్యనారాయణ, మేడ గాని శేషగిరి, కన్నెకంటి వెంకటయ్య,రేళ్ళ శ్రీనివాస్, గాజుల భారతి,పగిడిపల్లి వెంక టేశ్వర్లు,కవులు అందెశ్రీ తీపి జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళిపోయిన గొప్ప సహజ కవి అని నివాళులు అర్పించారు

# హిందూ దేవాలయాలకు ఆచార్యులుగా అంకితం అవుదాం

**- గట్టు వెంకటాచార్యులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:** మన గ్రామాలలో గల హిందూ దేవాలయాలకు ఆచార్యులుగా భగవత్ సేవకు అంకితం కావాలని భద్రాచలం చిన్న జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచార్యులు అన్నారు. మంగళవారం వికాస తరంగణి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో గ్రామస్తుల ఆధ్వర్యంలో (పురోహితులు) లేకుండా నిర్వహిస్తున్న హిందూ దేవాలయాలను బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా రేగుబల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం, పెద్ద నల్లబల్లి, కే లక్ష్మీ ్మపురం ముత్యాలమ్మ తల్లి ఆలయం, బంగారు మైసమ్మ తల్లి ఆలయం, చిన్న బండి రేవు అలివేలు మంగతాయారు ఆలయం, ముత్యాలమ్మ ఆలయంతో పాటు పలు ఆలయాలను సందర్శించి స్థానికంగా ఆలయాలలో పూజలు నిర్వహిస్తున్న వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటాచార్యులు మాట్లాడుతూ ... స్థానికంగా ఆలయాలలో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్న వారికి చిన్న జీయర్ మఠం ఆధ్వర్యంలో వేద పాఠశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీనిని భగవత్ సేవ కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీయర్ మఠం కార్యదర్శి రంగారెడ్డి, వికాస తరంగణి అధ్యక్షులు కమల రాజశేఖర్, సమన్వయకర్త వనజమణి, కను బుద్ధి దేవా, ముక్కెర పృథ్వి లతోపాటు ఆయా ఆలయ నిర్వహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరికలు



**చర్ల, నవంబర్ 11, ( ప్రభాతవార్త ):** మండలంలోని తేగడ పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన 35 కుటుంబాలు సిపిఎం పార్టీని వీడి సిపిఐ పార్టీ పట్ల ఆకర్షితులై ఆ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆడగర్ల తాతాజీ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిని సాధరంగా ఆహ్వానిస్తున్నామని కమ్యూనిస్టు పార్టీ అంటే నలుగురికి ఆదర్శంగా నిలుస్తుందని నిత్యం పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై ముందుకు సిపిఐ పార్టీ నడుస్తుంది అన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ పుట్టి వందేళ్ళయినా చెరగని ముద్ర వేసుకుందని ఈ వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శత జయంతి ఉత్స వాలు డిసెంబర్ 26న ఖమ్మం లో జరుపుకోవాలని ఈ భారీ బహిరంగ సభకు దేశ నలుమూలల నుండి 5 లక్షల మంది 45 దేశాల నుంచి ప్రతినిధులతో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ జరగబోతుందని ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన వాన రాశి సారయ్య వానరాశి జంపయ్యల ఆధ్వర్యంలో వాన రాసి సమ్మక్క భద్రమ్మ వెంకన్న రంబాయమ్మ బాబు సారమ్మ ధనలక్ష్మి వెంకటయ్య సమ్మక్క సిరిగిరి రాంబాబు పద్మ పెద్దిరాజు సుశీల సాయిలు పోచమ్మ గగనం రాజు లక్ష్మీ ్మ బాబు రజిత సమ్మక్క చింతల నరసింహం భాగ్యలక్ష్మి రాజు లక్ష్మి హరికృష్ణ ఈశ్వరి వానరాశి కృష్ణ లక్ష్మి రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నూపా పొతయ్య కోటి ముత్యాలరావు జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# వైన్ షాపుల కోసం చేసిన పెసా తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలి

**- పూజారి గూడెం గ్రామస్తులు**




**చర్ల, నవంబర్ 11, ( ప్రభాతవార్త ) :** చర్ల గ్రామ పంచాయతీ పరిధిలో బార్ షాపుల ఏర్పాటు కోసం చేసిన పెసా తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలని మేజర్ పంచాయతీ పరిధిలోని పూజారి గూడెం గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళ వారం యువత ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పత్రిక ప్రకటన విడుదల చేశారు. పెసా చట్టానికి విరుద్ధంగా సమావేశం ఏర్పాటు చేయ్యకుండానే సంతకాలు సేకరించి సమావేశం నిర్వహించినట్లు రాసుకున్నారని ఆరోపించారు. కనీసం ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని వారికి అనుకూలంగా ఉన్న వారితో సంతకాలు చేయించి పెసా గ్రామ సభ నిర్వహించినట్లు చూపుతున్నారని అరోపించారు. అభివృద్ధి పనులు చేయిస్తామని కాళీ పేపర్లపై సంతకాలు చేయించుకోని పంచాయతీ ప్రజలు అమాయకులైన ఆదివాసీ ప్రజలను మోసం చేసిన పంచాయతీ అధికారిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల గ్రామ పంచాయతీ ప్రజలను కూడగట్టి బార్ షాపుల ఏర్పాటును అడ్డుకుంటామన్నారు. ఇదే విషయమై ఐటిడిఎ పీఓ జిల్లా కలెక్టర్ గారికి పిర్యాదు చెయ్యనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి గూడెం గ్రామస్తులు నీలం రమణయ్య పూజారి ఆదినారాయణ కుర్ల సాంబయ్య నీలం కృష్ణ వంటకాయల హేమంత్ పూజారి రాము ఆలం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్‌గా వెంకట గీతా జ్యోతి



**బూర్గంపహాడ్ ,నవంబర్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సి పల్ వెంకట గీత జ్యోతికి ఉత్తమ ప్రిన్సి పాల్ గా అవార్డు కు ఎంపికయ్యారు. తెలంగాణ మైనారిటీ సంక్షేమ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ చేతులమీదుగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మోలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం అందుకున్నారు. ఆమెను శాలువాతో సత్కరించి మెమొంటో అందించారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు క్రమశిక్షణతో కూడిన చదువుతోపాటు పౌష్టికాహారంతో కూడిన ఆహారం విద్యార్థులకు అందించటం తో పాటు వారిపట్ల ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించడం 10వ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న ఆమెకు ఈ అవార్డు లభించడం పట్ల మైనారిటీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంకితభావంతో విద్యార్థినీలకు మంచి చదువుతోపాటు మంచి పౌష్టికాహారం ఆటలలో సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుండే విధంగా తీర్చిదిద్దేందుకు తమ పాఠశాల విద్యార్థినీలు , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకారం తోనే సాధ్యమైందని ఆమె పేర్కొన్నారు. ఈ అవార్డు తనకి మరింత బాధ్యతను పెంచిందని మరింత స్ఫూర్తిగా పాఠశాల అభివృద్ధికి విద్యార్థినీల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు.




# జై శ్రీరామ్ ఇటుకల తయారీపై కలెక్టర్ ప్రత్యేక చర్యలు..

**భద్రాచలం ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానంలో "జై శ్రీరామ్" అచ్చుతో ఇటుకలను తయారు చేయుటకు అవసరమైన ప్రత్యేక మోల్డ్‌లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, బెంగళూరులో ప్రత్యేకంగా తయారు చేయించి దేవస్థానం కు చేర్చడం జరిగింది. సంబంధిత దిలీనితీ మిషన్‌ను కలెక్టర్ మంగళవారం భద్రాచలం పర్యటనలో భాగంగా ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్ అచ్చు ఉన్న ఇటుకలను తయారు చేయే విధంగా కార్యాచరణను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సూచనలను కలెక్టర్ ఈవో భద్రాచలం మరియు ఆలయ సిబ్బందికి అందించారు.



# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దాం

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:** పీడిత, తాడిత ప్రజల జీవితాలకు భరోసా కల్పించేందుకు దేశ స్వతంత్రానికి ముందే ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా జరగనుందని, ఈ బహిరంగ సభను జయప్రథం చేసేందుకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీ ్మనగరం పార్టీ కార్యాలయంలో సిపిఐ కౌన్సిల్, కార్యవర్గ సమావేశం మండల సహాయ కార్యదర్శి కాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతగడ్డపై కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్త వుతుందని, దేశ స్వతంత్ర సంగ్రామంలో బానిస సంకెళ్ల నుంచి భరత మాత విముక్తి కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. భగత్ సింగ్ లాంటి యువ కిషోరాలు నమ్మిన సిద్దాంతం కోసం ఉరి కొయ్యలను సైతం ముద్దాడారని గుర్తు చేశారు. ఆనాటినుండి నేటి వరకు పీడత ప్రజల పక్షాన నిలబడింది ఎర్రజెండా మాత్రమే అని, ఎర్రజెండాల పని అయిపోయిందని అవహేళన చేసిన వారికి ఈ శతవసంత ఉత్స వాల బహిరంగ సభ గుణపాఠం కావాలన్నారు. 40 దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు, మేధావులు, కవులు, కళాకారులు ఉత్సవ ముగింపు సభకు తరలివస్తున్నారని, ఈ బహిరంగ సభను మరింత ఎరుపెక్కించేందుకు మండల నలుమూలల నుండి వేలాదిగా ప్రజలను తరలించాలని కోరారు. 5 లక్షల మందితో ఖమ్మం కేంద్రంగా జరిగే ఉత్స వాల ముగింపు సభ దేశానికే గర్వకారణం కానుందన్నారు. ఎర్రజెండా నీడలో అమరులైన ప్రతీ ఒక్కరికీ ఈ శతవసంత ఉత్స వం అంకితం కావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఈ మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొల్లోజు వేణు, సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ సీనియర్ నాయకులు నోముల రామిరెడ్డి కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు , చప్పిడి రామచంద్రరావుపాయం ఎర్రయ్య పాయం రాజు, గొంది నాగేశ్వరరావు, కొరస కోటేష్, రాచకొండ సురేష్, బొనగాల లింగయ్య, రాజిరెడ్డి పొడియం మనీందర్, అంజిరెడ్డి, చెంచల కృష్ణ, పెనుబల్లి లక్ష్మీ ్మబాయి, కారం రమణమ్మ, కొమరం బాలకృష్ణ, తాటి నాగేశ్వరరావు, కోడి నాగేశ్వరరావు, కుంజ సత్తిబాబు, మడక ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఐఎస్‌జిఎఫ్ జాతీయ సమ్మేళనంలో తెలంగాణకు బెస్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు



**కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక సాంఘిక, సామాజిక అంశాలతో ముడిపడిన ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఐ ఎస్ జీ ఎఫ్) జాతీయ సమ్మేళనంలో ఫిలిం ఫెస్టివల్ విభాగంలో జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి బెస్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు లభించింది. సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు, నీటి వినియోగం, మానవ వనరుల పరిరక్షణ, అనేక సాంఘిక అంశాలతో ముడిపడిన ఇతి వృత్తానికి ఈ అవార్డు లభించగా, జాతీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ ఫిలిం ఫెస్టివల్ అవార్డు ను ఐఎస్ జీ ఎఫ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు, జస్టిస్ గీతా మిట్టల్, జాతీయ అధ్యక్షులు (వర్కింగ్) జస్టిస్ కపిలేశ్ ఝువేరి చేతుల మీదుగా అందజేశారు. మూడు రోజుల పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని భోల్పూర్ శాంతినికేతన్ పట్టణంలోని భారత్ సేవా ఆశ్రమం లో జరిగిన ఐ ఎస్ జిఎఫ్ జాతీయ సమ్మేళనం విజయవంతంగా ముగిసింది. తెలంగాణ రాష్ట్రానికి లభించిన ఈ ఉత్తమ ఫిలిం ఫెస్టివల్ అవార్డు ను ఐ ఎస్ జీ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ఖాసీం, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ సింగరేణి అధికారి పి. రామకృష్ణా రావు, కోశాధికారి సమ్మయ్య, సాంస్కృతిక విభాగం ప్రతినిధి శనగ రామ చందర్ రావు లు గౌరవ అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ జి ఎఫ్ జాతీయ అధ్యక్షుడు (ఎగ్జిక్యూటివ్ విభాగం ) మ్యాక్ మిక్కీ, సెక్రటరీ జనరల్ సీమా రాతి, కోశాధికారి, మరియు ఇండియా ప్రతిష్టాత్మక బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ (ఫైనాన్స్ ) పద్మిని పిళ్ళయ్ తదితరులు పాల్గొన్నారు. ఫెలో షిప్ బజార్, క్యాంప్ ఫైర్ ఆకట్టు కున్నాయి. బోల్ పూర్ లోని రవీంద్రనాథ్ ఠాగూర్ నివసించిన ఇల్లు, స్థాపించిన శాంతి నికేతన్, విశ్వ విద్యాలయం, ఎకో పార్క్, రవీంద్ర నాథ్ ఠాగూర్ మ్యూజియం తదితర ప్రాంతాల సందర్శన అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని ఉత్తేజ పరిచింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నేడు పాల్వంచలో సిపిఐ జిల్లా స్థాయి మీటింగ్



**కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త:** సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలపట్టణ కార్యదర్శుల సమావేశం బుధవారం పాల్వంచ కేఎల్ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డులోని శ్రీ లక్ష్మి ్మ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నిర్మాణ బాధ్యుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ వంద సంవత్సరాల వేడుకలు, రాష్ట్ర, జిల్లా ప్రచార జాతాలు, ఫైలాన్ల ఏర్పాటు, జనసమీకరణ, జనసేవాదళ్ క్యాంపుల నిర్వహణ, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సభ్యత్వం, పునరుద్ధరణపై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# చైతన్యం ర్యాలీలో పాల్గొన్న సాబీర్ పాషా

**చుంచుపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:**





కొత్తగూడెం డివిజన్ పోలీసులు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి కార్యదర్శి వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు. వీరితో పాటు చుంచుపల్లి ఎస్సై రవి, యువత వందలాది మంది బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న పెన్సిల్‌తో గేసిన అందెశ్రీ చిత్రం



**ఖమ్మం కల్చరల్ నవంబర్ 11, ప్రభాతవార్త:** తన అద్భుతమైన ప్రతిభతో పెన్సిల్ తో డాక్టర్ అందెశ్రీ చిత్రాన్ని గీసి అందరినీ సంతోష్ ఆకట్టుకున్నాడు . స్థానిక స్టెమ్స్ పార్క్ రెజోనెన్స్ హై స్కూల్లో డ్రాయింగ్ టీచర్ గా బాధ్యత నిర్వహిస్తున్న జ్ఞానం సంతోష్ డాక్టర్ అందెశ్రీపై తనకు ఉన్న అభిమానాన్ని పెన్సిల్ చిత్రం ద్వారా గీసి నివాళి అర్పించారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన డాక్టర్ అందెశ్రీ ప్రకృతి ఒడిలో ఓనమాలు దిద్దుకొని అంచలంచెలుగా ఆసు కవిత్వంతో ఎదిగి ప్రకృతి, సామాజిక గేయాలు రచించి పాడి , ఎన్నెన్నో సినిమా గీతాలు రాసి అందరినీ చైతన్య పరిచారని రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ తో అందరి హృదయాలలో అందెశ్రీ స్థిరపడ్డారని ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని సంతోష్ తెలియజేశారు. అందెశ్రీ చిత్రాన్ని పెన్సిల్ తో గీసిన డ్రాయింగ్ టీచర్ జ్ఞానం సంతోష్ కుమార్ ను స్టెమ్స్ పార్క్ రెజోనెన్స్ హై స్కూల్ డైరెక్టర్లు కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి లు ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడాలలో ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి జోనల్ స్థాయి క్రీడాలకు పంపించాలి: ఐటీడీఏ పీఓ



**భద్రాచలం ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో ప్రతిభ ఉన్న వారిని గుర్తించి జోనల్ స్థాయి క్రీడలలో పాల్గొనేలా సంబంధిత పిడి, పీఈటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నాడు రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో వ్యాయామ ఉపాధ్యాయులతో జోనల్ స్థాయి క్రీడల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ జోనల్ స్థాయి క్రీడలు ఈనెల 18,19 తేదీలలో క్రీడా పాఠశాల కిన్నెరసానిలో విజయవంతంగా నిర్వహించాలని, ఈ యొక్క క్రీడలను ఏడు జోన్స్ లీగ్ పద్ధతిలో ఆడించి ప్రతిభ కలిగిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయాలని, గెలుపొందిన టీములకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డి.అశోక్, క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఏటీడీవో చంద్ర మోహన్, ఏ సి ఎం ఓ రమేష్, ఏ ఎస్ ఓ వెంకటనారాయణ, సోయం నాగేశ్వరరావు, బండ రాంబాబు, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎస్ బాలసుబ్రమణ్యం, బుగ్గ వెంకటేశ్వర్లు, నగేష్, నరసయ్య వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...


## - వీకేఓసీ పీవోను కలిసిన ఐఎన్టీయూసి నాయకులు

**రుద్రంపూర్, నవంబర్ 11 ప్రభాతవార్త:**



వీకే కోల్ మైన్స్ కొత్తగూడెం ఏరియా కు కొత్తగా వచ్చిన ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావును ఐఎన్టీయూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, నాయకులూ మర్యాదపూర్వకంగా కలిశారు. పిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిట్,బ్రాంచి,సెంట్రల్ కమిటీ మెంబర్స్ లను పరిచయం చేస్తూ ఓసి లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల గురించి ప్రాజెక్ట్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలానే డిప్యుటేషన్ పై వివిధ ఏరియాస్ లో పనిచేస్తున్న పర్మనెంట్ కార్మికులను ఓసీ ప్రారంభం అయి ఇక్కడ పనులు మొదలైనందున వికే ఓసీ నుండి గతములో వెళ్ళినవారిని ని మళ్ళీ తీసుకొచ్చి పూర్వ వైభవం తేవలసింది గా కోరడం జరిగింది. సేఫ్టీ ,ఓసీపీ లో ఉన్న ఇష్యూల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ ఐఎన్టీయూసి నాయకులు విప్లవ రెడ్డి, గౌస్ ,పోషం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య, భరత్, వసంత్, దుర్గాసింగ్, కనకం కుమార్, రామారావు,సంధీర్ శ్రీనివాస్,లక్ష ్మణ్ రాజు, శ్రీధర్,రామ క్రిష్ణ,పిట్ట శ్రీనివాస్,హన్మంతు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక...



**కొత్తగూడెం, నవంబర్ 11 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా పిల్లారిశెట్టి హరిబాబు, అధ్యక్షులుగా పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సెక్రటరీగా ఎలిపెద్ది శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్గా కొర్లకుంట కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సివిల్ సప్లై మేనేజర్ , పౌర సరఫరాల అధికారులను మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నందు అన్నదానం



**పెనుబల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:** శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ఏ కొండూరు మండలం కోదూరు గ్రామ వాస్తవ్యులు కీర్తి శేషులు గుడిపూడి కోదండ రామయ్య అనంత సీతా రాములమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె వీఎమ్ బంజర్ గ్రామ కాపురస్తులైన గోగినేని పద్మావతి రమేష్ దంపతులు మంగళవారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నందు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి అన్న దాతలను ఆశీర్వదించారు.

# ఊటుపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- పిఎసిఎస్ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు, వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ**

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 11(ప్రభాతవార్త):





రైతులకు ఊరటగా... వరి ధాన్యం విక్రయంకు రైతులు సౌకర్యార్థం. అన్నపురెడ్డిపల్లి మండలం, గుంపెన గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్)ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన, ఊటుపల్లి (జానకిపురం), నామావరం, నర్సాపురం (రాజాపురం), పెంట్లం, అన్నపురెడ్డిపల్లి, తెల్లిజెర్ల(మర్రిగూడెం), అబ్బుగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేశారు. వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు. ఊటుపల్లి(జానకిపురం)గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలు సన్న రకం ధాన్యంకు 2,389 రూపాయలు, దొడ్డు రకం ధాన్యంకు 2,369 రూపాయలకు ధాన్యం స్వీకరిస్తామన్నారు. సన్న రకం వరి ధాన్యంకు ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయలు బోనస్ కల్పిస్తుందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సంఘం ఉపాధ్యక్షుడు నల్లమోతు వెంకటనారాయణ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు(ఏడిఏ)పి రవికుమార్, వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, సరితాదేవి, విద్యుత్ శాఖ ఏఈ సాయి తరుణ్, సొసైటీ డైరెక్టర్లు పోట్రూ వెంకటేశ్వరరావు, గాలం కాటం రాజు, పిఏసిఎస్ సంఘం కార్యదర్శి కుంచారపు శ్రీనివాసరావు, పిఏసిఎస్ సిబ్బంది సురేంద్ర, పద్దం హరీష్, నాగేంద్రబాబు, రాములు, రైతులు నన్నక వెంకటరామారావు, పుచ్చకాయల నర్సారెడ్డి, భీమిరెడ్డి చెన్నారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ మోటర్లు వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**- విద్యుత్ శాఖ డీఈ ఎన్ కృష్ణ**

చంద్రుగొండ ప్రభాతవార్త :



రైతులు వ్యవసాయ బోర్లు వేసే సమయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని విద్యుత్ శాఖ డి ఈ ఎన్ కృష్ణ రైతులకు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. అధికారులు రైతుల పొలాల వద్దకే నేరుగా వెళ్లి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ.... రైతులు తమ మోటార్ల వద్ద కెపాసిటర్లు బిగించుకోవడం వల్ల పలు లాభాలు కలుగుతాయన్నారు. అలాగే ఆటో స్టాటర్లు బిగించడం వల్ల రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. ఆటోమేటిక్ గా మోటర్లు ఆన్ అవటం వల్ల మోటర్లు వాటి పరికరాలు అధిక విద్యుత్తు ఉత్పత్తి అయినప్పుడు కాలిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే మోటర్లు ఆన్ చేసేటప్పుడు తడిచేతులు తడి బట్టలతో ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోవద్దన్నారు. మోటార్ స్విచ్ ఉన్నచోట పరిసరాలు తడిగా లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1912కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఈ రవికుమార్, చంద్రుగొండ విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు, సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా రామ్మూర్తి

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 11:



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఖాళీగా ఉన్న మండల అధ్యక్ష పదవులకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గతంలో కొత్త అధ్యక్షులను నియమించారు అందులో భాగంగా మండలంలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కాలంగా కృషి చేస్తున్న జూలూరుపాడు గ్రామానికి చెందిన చాపలమడుగు రామ్మూర్తిని నియమించారు. కానీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ఆ కమిటీని రద్దు చేశారు. తాజాగా ఖాళీగా ఉన్న మండలాల్లో అధ్యక్షులుగా నియమించుకోండని రాష్ట్ర నాయకత్వం ఆదేశించడంతో ఈ పదవిని తిరిగి చాపలమడుగు రామ్మూర్తికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనల ప్రకారం నడుచుకుంటానని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలకు సాధ్యంకాని 6 హామీలను ప్రజలకు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.

# ఘనంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి

బూర్గంపహాడ్, నవంబర్ 12, ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల మహిళల పాఠశాల లో మంగళవారం మోలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా అధికారి యదు సింహా రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య జీవితాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మజిద్ కమిటీ సదర్ జనాబ్ యాకూబ్ జాని, కార్యదర్శి మొహమ్మద్ బాబా, కమిటీ సభ్యులు జకీర్, అరిఫ్, దస్తగీర్, మున్తాజ్ , ఉపాధ్యాయులు విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉత్తమ ఉద్యోగిగా మోహన్ భా మైనారిటీ బాలికల పాఠశాల నందు పిసిఈ గా పనిచేస్తున్న మోహన్ భాష కి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ఎంఈఓ యదునరసింహారాజు మైనారిటీ విభాగం నేత చేతుల మీదుగా అందించారు.




# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ ఎన్నికల రోజు మంగళవారం బోరబండ డివిజన్ పరిధిలోని 46,47,48,49,50 పోలింగ్ బూత్ ల వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రచార సరళి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరిశీలించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు తగు సూచనలు చేశారు ఓటింగ్ సరళిని బట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భద్రతపై విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమం

**- బోరుమోటార్లకు కెపాసిటర్లు తప్పనిసరి: డిఈ కృష్ణ**

అన్నపురెడ్డిపల్లి నవంబర్ 11 (ప్రభాతవార్త):



విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పొలంబాట కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండలం, జానకిపురం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహించిన పొలం బాట కార్యక్రమంలో తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(టిజిఎన్పిడిసిఎల్)విద్యుత్ శాఖ అధికారులు. విద్యుత్తుతో సంభవించే ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అధికారులు విద్యుత్ వినియోగం, వ్యవసాయ మోటార్లు నిర్వహణ, భద్రతపై వివరణాత్మక సూచనలు ఇచ్చారు. విద్యుత్ శాఖ డిఈ కృష్ణ మాట్లాడుతూ రైతులు బోరు మోటార్లకు కెపాసిటర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్లల్లో సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా మరమ్మత్తులు చేసుకునే సాహసాలు విరమించుకోవాలన్నారు. మరమ్మత్తులకై విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నప్పుడు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల సమస్యలు, ఇతర సమస్యలు తలెత్తినప్పుడు విద్యుత్ అధికారులను సంప్రదించాలని కోరారు. రైతుల భద్రతకు విద్యుత్తు శాఖ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వ్యవసాయ అవసరాలకు సరిపడే స్థిరమైన విద్యుత్ సరఫరా కోసం నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి రవికుమార్, ఏఈ తరుణ్, విద్యుత్తు శాఖ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.



## షైన్ హై స్కూల్ మానేజ్మెంట్ అండ్ విద్యార్థులు ఆదరణ ఫౌండేషన్‌కు నిత్యావసర సరుకుల వితరణ...

**బోనకల్, ప్రభాతవార్త :**

షైన్ హై స్కూల్ మానేజ్మెంట్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మరొక్కసారి వారి విశాల హృదయాన్ని, సహాయక తత్వాన్ని చాటుకున్నారు... కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధరణ ఫౌండేషన్ లో వున్న వృద్దులకు, మతిస్థిమితం లేని వారికి షైన్ స్కూల్ మేనేజ్మెంట్ బియ్యం, నూనె,టిఫిన్ సామాగ్రి,కూరగాయలు, పండ్లు,వంటి నిత్యావసర వస్తువులు మంగళవారం అందించారు...ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన



తల్లిదండ్రులకి ధన్యవాదములు తెలిపారు...ఆదరణ ఫౌండేషన్ నడుపుతున్న నిస్సి ని అభినందించారు... ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా,డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత,అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ముస్తఫా, పాల్గొన్నారు...

## రాజకీయ కక్ష్యలతోనే హత్య చేశారు...

**- సామినేని హంతుకులను అరెస్టు చేయాలి...**

**- 12 రోజులైనా కేసును ఛేదించటంలో నిరక్ష్యంగా ఉన్నారు..**

**చింతకానీ ప్రభాతవార్త నవంబర్ 11:**

మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు , మాజీ సర్పంచ్ సామినేని రామారావు రాజకీయ కక్షలతోనే హత్య చేశారని వెంటనే హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో తెల్లవారుజాము సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని... ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిరక్ష ్యం వహిస్తున్నదని ఆరోపించారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కండ్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో ఈ ఘాతుకానికి పాల్పడ్డారని రామారావు భార్య స్వరాజ్యం స్వయంగా ఫిర్యాదు చేసిన వారిని కనీసం పోలీసులు విచారణ కూడా చేయటం లేదని కేవలము రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం గ్రామములో సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్



నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు. హంతకులను నేను స్వయంగా చూశాను.. అని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు. రామారావు నిస్వార్థ నాయకుడు, వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని, సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు. గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడు లో ఉంటూ పల్లె అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి**

**- పువ్వాల దుర్గాప్రసాద్**

**ముదిగొండ ప్రభాతవార్త:**

రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర విధానాన్ని సద్వినియోగం చేసుకొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని విక్రయించి లాభపడాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.మండలంలోని వల్లభి గ్రామంలో ఐకెపి, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముదిగొండ, మేడేపల్లి సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, సామినేని వెంకటయ్య, తహసీల్దార్ సునీత ఎలిజిబెత్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



కొమ్మినేని రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి పసుపులేటి దేవేంద్రం, చింతకాని-ముదిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరసగాని తిరుపతిరావు, నాయకులు బిచ్చల బిక్షం, , ఏలూరు భాస్కర్ రావు, బిచ్చల అన్వేష్, వల్లూరు భద్రారెడ్డి, వడ్డెల్లి వీర రాఘవులు, పందిరి అంజయ్య, వెలుగు సిసి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మోలానా అబ్దుల్ కలాం స్ఫూర్తితో అడుగు లేయాలి

**మధిర నవంబర్ 11 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు దేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో యువత భవిష్యత్తు ఆలోచనతో అడుగులయాలని మధిర పట్టణ ఎస్సై వాకా చంఖ్రిద్రశేఖర రావు కోరారు. మంగళవారం అబ్దుల్ కలాం 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం (నేషనల్ ఎడ్యుకేషన్ డే) ను మండల పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న బిరుదాంకితులు అయిన మోలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప పండితుడని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారని, పత్రికలను స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్య కలిగించారని అన్నారు. అంతేకాకుండా తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన ఆధ్వర్యంలోనే ఐఐటి,యుజిసి ఐఐఫ్ సి,సంగీత అకాడమీ సాహిత్య అకాడమీ మొదలైన జాతీయ సంస్థలు స్థాపించబడ్డాయని తెలియజేశారు. విద్యార్థులంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణిస్తూ, సమాజ సేవ చేయాలని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ అలవాటు కావద్దని, తల్లిదండ్రులు వారి పిల్లలని సక్రమ మార్గంలో నడిపించాలని, విద్య ద్వారానే సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మధిర టౌన్ ఎస్సై , ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు ముస్లిం పెద్దలు సామజిక సేవకుడు గోపాల్ రెడ్డి ఇతర ముక్యులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగించిన ఎస్సై

**మధిర నవంబర్ 11 ప్రభాతవార్త:** నాలుగు నెలల క్రితం



పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను ట్రేస్ చేసి తిరిగి మంగళవారం ఫిర్యాదుదారునికి పట్టణ ఎస్సై వాకర్ చంద్రశేఖర్ అప్పగించారు. ఆత్కూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు తన రూ 23 వేల విలువైన సెల్ఫోన్ పోయినట్లు జూన్ నెలలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. బాధిత వ్యక్తికి అప్పగించడం జరిగినది. అలాగే ఏడాది మే నెలలో ఏలూరు గ్రామానికి చెందిన కే.నరేష్ అనే వ్యక్తి కి చెందిన ఫోన్ పోయినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దానిని కనుగొని బాధితునికి అప్పగించారు. పోయిందనుకున్న సెల్ ఫోన్ లను తిరిగి అప్పగించినమధిర టౌన్ పోలీసు లకు కృతజ్ఞతలు తెలిపారు.




## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన ముష్టికుంట్ల విద్యార్థి



**బోనకల్, ప్రభాతవార్త :**

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలలో భాగంగా అండర్14 ఐజంప్ విభాగంలో జడ్పీఎస్ఎస్ ముష్టికుంట్ల నయీమ్ 8వ తరగతితి విద్యార్థి ఎస్కే.నయీమ్ 8వ తరగతి ఎంపికవడం జరిగింది. 14 వ తారీకు హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే స్టేట్ అథ్లెటిక్ మీట్‌కు హాజరు కవలసి ఉన్నది. జడ్పీఎస్ఎస్ ముష్టికుంట్ల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి ్ర ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి ్ర. ఎండీ.నవీడ్ పాష ఫిజికల్ డైరెక్టర్ ( ఫిజికల్ డైరెక్టర్. ఎస్కే.చాంద్ చాంద్ అపిక్ చైర్మన్ ,అధ్యాపక బృందం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు.

## జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనిట్

**బోనకల్, ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మోలానా అబుల్ కలాం ఆజాద్ గారి జన్మదినం ఘనంగా మంగళవారం నిర్వహించరు . ఈ కార్యక్రమం సభ అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు ఆయన్ని ఉద్దేశించి మాట్లాడుతూ1888 నవంబర్ 11వ తేదీన సౌదీ లోని మక్కాలో జన్మించారు, తరువాత కలకత్తా లో వారి తల్లిదండ్రులు స్థిరపడ్డారు. స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వం తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్. అతను బహుభాషా కోవిదుడుఅరబీ,ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్ ,బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం కలిగినాడు. 1912 లో మోలానా ఉర్దూలో " ఆల్ హిలాల్ "అనే వార పత్రిక ద్వారా ముస్లింలలో విప్లవాత్మక భావాలను పెంపొందించడానికి ప్రారంభించారు. హిందువులు, ముస్లింల మధ్య ఐక్యతను కుదిరించడంలో ముఖ్యమైన పాత్ర వహించారు దానికోసం 1916లో "ఆల్ బలఘ్" పత్రికను ప్రారంభించారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహ ఉద్యమము ల్లో గాంధీజీ తో పాటు భారత్ జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ కు 1923 మరియు 1940 లో అధ్యక్షుడిగా పని చేశారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 నుంచి 1958 వరకు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటుపనిచేశారు. అతని కృషితో స్థాపించబడిన ప్రధాన సంస్థలు, యు జి సి , ఐ ఐ టి, సీ ఐ ఇ . మోలానా గారు విద్య సమాజంలో మార్పు తీసుకురావడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం అని నమ్మేవారు. వారు ఫిబ్రవరి 22 1958 సంవత్సరంలో మరణించారు. 1992లో భారత దేశ అత్యున్నత గౌరవం భారతరత్న ప్రధానం చేయబడింది.ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన ఆయన గారి జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీ ్రకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, లైబ్రరీ యన్ ఎ.మోహన్, యు డి సీ మదర్ సాహెబ్, ఎల్ డి సి జస్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీనగర్లో సుబ్రహ్మణ్యస్వామి అగ్రహారం..




- 500 ఏళ్ల క్రితమే స్వామివారి ఉద్భవం
- యాభై ఏళ్ల క్రితం ఆలయ నిర్మాణం
- పాతికేళ్ల నుండి అయ్యప్ప స్వాములకు అన్నదానం
- 50 ఏళ్ల క్రితం ఆలయాన్ని నిర్మించిన ములుపురి కుటుంబం
- దాతలు ముందుకొస్తే మరింత అభివృద్ధి...

**లక్ష్మీ ృదేవిపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:**



ఎంతో మహిమ కలిగిన స్వామి వారు సుబ్రహ్మణ్యస్వామి... అతి పురాతనమైన కాలం నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు అందుకుంటున్న స్వామివారికి ఖీములపురిఖీ కుటుంబం సేవ చేసుకుంటోంది.. 500 వేల క్రితమే స్వామి వారి జాడ తెలిసింది. 50 ఏళ్ల నుండి కుటుంబం తమ సొంత ఖర్చులతో ఆలయ నిర్మాణం జరపడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తున్నారు. 50 ఏళ్ల క్రితం తమ తండ్రి చిన్న వెంకటేశ్వర్లు హయాంలో నిర్మించిన ఖీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామిఖీ వారి దేవాలయం ఆవరణలో లక్ష్మీ ృ గణపతి ఆలయం అయ్యప్ప స్వామి ఆలయాలను నిర్మించారు. తమ తండ్రి తదనంతరం ఆయన కుమారుడు మూలపురి పెదబాబు, కుటుంబ సభ్యులు ఆలయ నిర్వహణకు సంబంధించిన పూర్తి బాధ్యతలు తమ భుజస్కొంతాలపై వేసుకొని నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్మాణంతోపాటు పూజలపై ఖర్చులు అర్చకులకు ఇచ్చే వేతనం సైతం ఆ కుటుంబ సభ్యుల భరిస్తున్నారు. నాటి నుండి నేటి వరకు ఆలయానికి కావాల్సిన అన్ని అవసరతలు తీరుస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి ఏదో ఒక సాయం చేస్తే ఆలయ మరింత అభివృద్ధి చెందుతుంది అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### - 500 ఏళ్ల క్రితమే స్వామివారి ఉద్భవం

ఒకటి కాదు రెండు కాదు దాదాపు 500 సంవత్సరాల క్రితమే జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీనగర్ కాలనీలో భూగర్భంలో సుబ్రహ్మణ్యస్వామి వారు ఉన్నారని జాడ తెలిసింది. ఆ సమయంలో శబరిమలై నుండి వచ్చినటువంటి మేల్ తంత్రి (శబరిమలై లో అర్చకులు) ఆయన పాదం మోపగానే భూగర్భంలో సుబ్రహ్మణ్యస్వామి వారు ఉన్నారని, ఇది సుబ్రహ్మణ్యస్వామి వారి ఆగ్రహారామని ప్రకటించారు. నాటి నుండి ఈ ప్రాంతానికి ఎంతో విశిష్టత ఉంది. స్వామివారికి ఉత్తర దిక్కున మొర్రేడు బ్రిడ్జి వాగు ఉంది. అది తూర్పుదిక్కున ప్రవహిస్తుంది. ఇది కూడా ఇక్కడ విశిష్టమైనదే... ఇందులో బతుకమ్మలను నిమజ్జనం చేయడం ఆనవాయితీగా జరుగుతుంది...



### - పాతికేళ్లుగా అన్నదానం : ములుపురి పెదబాబు..


ములుపూరి పెద్దబాబు

గత 50 ఏళ్ల క్రితం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయ నిర్మాణం తో పాటు లక్ష్మీ ృ గణపతి, అయ్యప్ప స్వామి ఆలయాలు కూడా నిర్మించారు. ఈ ఆలయంలో గత 25 ఏళ్ల నుండి ప్రతి ఏడాది కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి దీక్షలు చేపట్టే స్వాములకు 45 రోజుల వరకు ప్రతిరోజు నిత్యాన్నదాన



కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మార్గశిర శుద్ధ షష్టి రోజు సుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణం కూడా నిర్వహిస్తున్నారు. కార్తీక మాసంలో పౌర్ణమి దగ్గర నుండి అమావాస్య వరకు ఈ అన్నదాన కార్యక్రమాలు నిత్యం జరుగుతున్నాయి ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని ములుపురి కుటుంబ సభ్యులే నిర్వహిస్తుంటారు. ఇప్పటికే కొంతమంది దాతలు అన్నదానం కోసం సహాయ సహకారాలు అందిస్తున్నారు. మరింత మంది ముందుకొస్తే ఇంకా ఎక్కువ రోజులు అయ్యప్ప మాలధారణ స్వాములకు నిత్యాన్నదానం అందించవచ్చని తెలిపారు.

### - 50 ఏళ్ల నుండి ములుపురి కుటుంబమే నిర్వహణ..

50 ఏళ్ల క్రితం ములుపూడి చిన్న వెంకటేశ్వర్లు తన సొంత ఖర్చులతో సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని నిర్మించారు అదేవిధంగా లక్ష్మీ ృ గణపతి అయ్యప్ప స్వామి ఆలయాలను కూడా ఏర్పాటు చేశారు నాటినుండి ఆలయానికి సంబంధించిన ప్రతి అవసరతను ఆ కుటుంబమే తీరుస్తుంది. ఆయన తదనంతరం ఆయన పిల్లలు కుటుంబ సభ్యులు ఆలయ నిర్వహణ చేస్తున్నారు అక్కడ అర్చక అభివృద్ధి చేస్తున్న ప్రధాన అర్చకులు కంజర్ల వెంకటాచార్యులు గత 35 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ఆయనకు సంబంధించిన వేతనాలను సైతం ములుపురి కుటుంబమే చూసుకుంటుంది.

### - దాతలు ముందుకొస్తే మరింత అభివృద్ధి...

ఎంతో విశిష్ట కర్త కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి సాయం చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందంటూ మునుపురి కుటుంబ సభ్యుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు తమ తండ్రి కాలం నుంచి నేటి వరకు సుమారు 50 ఏళ్ళుగా ఆలయ నిర్వహణ బాధితులని భావిస్తున్నామని దాతలు ఎవరైనా ముందుకు వస్తే మరింత ఆసరా అవుతుందని ఆ యొక్క స్వాములకు నిరంతరం నిత్యాన్నదానం తో పాటు ఇతర సేవా కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు కూడా చేదోడువాదులుగా ఉంటుందంటూ ఆలయం మరింత అభివృద్ధికి దాతలు ముందుకు రావాలంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా సంసిద్ధం...

- మెడికల్ అటెండెన్స్ నిబంధనలు సరళతరం చేస్తాం
- సకాలంలో పదోన్నతులకు చర్యలు తీసుకుంటాం
- ఉద్యోగులు, అధికారులపై విచారణలు కాలపరిమితిలో పూర్తి
- త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ల సాధనకు ప్రయత్నాలు
- అధికారైన, కార్మికుడైన 8 గంటలు కచ్చితంగా పనిచేయాలి
- ప్రమాద రహిత సింగరేణి ధ్యేయంగా పనిచేయాలి



**కొత్తగూడెం, నవంబర్ 11 ప్రభాతవార్త:**

గతానికి భిన్నంగా ఈసారి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక, అధికార సంఘాలతో జరిగిన నిర్మాణాత్మక సమావేశాలు ప్రశాంతంగా , నిర్మాణాత్మక సూచనలతో, సలహాలతో హుందాగా జరిగాయని, కార్మిక సంఘాలు సూచించిన అన్ని సమస్యల పైన కూలంకషంగా చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, అధికారుల సంఘం ప్రతినిధులతో 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్మిక సంఘాలు సూచించిన విధంగా మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని, కార్మికులకు, అధికారులకు రావాల్సిన పదోన్నతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఉద్యోగులకు, అధికారులకు ఛార్జీషీట్లు జారీ అయిన పక్షంలో నిర్ణీత వ్యవధిలో వాటిపై విచారణను పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులువాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ ృపతి గౌడ్ లు సూచించిన అనేక సమస్యలపై, సూచనలపై సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. సంస్థ ప్రగతి పైన భవిష్యత్తు ప్రణాళికలను ఎంతో ఉద్వేగంగా వివరించారు. గతంలో బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల కొత్త బ్లాకులను చేపట్టలేకపోయామని, త్వరలో జరగనున్న సుమారు 100కు పైగా బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని లాభసాటిగా ఉండే కనీసం 10 బొగ్గు బ్లాకులను కచ్చితంగా సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు. ఈ విధంగా సింగరేణి సంస్థను 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సంస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకు కార్మిక సంఘాలు పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పని సంస్కృతి మెరుగుపడాలని పునరుద్ఘాటించారు. అధికారులు గానీ కార్మికులు గానీ షిఫ్ట్ లోని ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తేనే సంస్థకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడే రక్షణపై చర్చించడం కాదు.. నిరంతరం రక్షణ నియమాలు పాటిస్తూ పనిచేయాలన్నారు. గత ఏడాది కాలంగా రక్షణ పెంపుదలకు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. సింగరేణిని శూన్య ప్రమాద కంపెనీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. బొగ్గు మార్కెట్లో నిలబడటానికి, వినియోగదారులను మనతో ఉంచుకోవడానికి ఇటీవలనే బొగ్గు ధరను దాదాపు వెయ్యి రూపాయల వరకు తగ్గించడం జరిగిందని, నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాలు ఈ అంశాలపై కూడా దృష్టి సారించి తమ వంతుగా సహకరించాలని, కార్మికుల్ని చైతన్య పరచాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం బొగ్గు ఆధారిత కంపెనీగా మాత్రమే కాకుండా బహుళ వ్యాపార విస్తరణ చర్యలను సింగరేణి చేపడుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా కీలక ఖనిజాలకు రానున్న కాలంలో మంచి డిమాండ్ ఉండబోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కీలక ఖనిజ అన్వేషణ, ఉత్పత్తి కోసం ప్రముఖ జాతీయస్థాయి పరిశోధన సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు.

### - అంతర్జాతీయంగా ఐదు దేశాలకు సింగరేణి...

దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. అలాగే చిలీ, బ్రెజిల్, అర్జెంటీనా, ఆస్ట్రేలియా వంటి ఐదు దేశాల్లో కీలక ఖనిజ రంగంలో పనిచేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇప్పటికే కార్బన్ డ యాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ విజయవంతమైందని తెలిపారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగుపెట్టనున్నామని , 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒడిశాలో 2400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుతో థర్మల్ విద్యుత్ ద్వారా ఏటా గణనీయమైన లాభాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. సింగరేణి సంస్థ అమలు జరిపిన రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకం నేడు దేశానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా అన్ని సంస్థల్లోనూ అమలు జరపాలని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని వెల్లడించారు. అధికారులకు సంబంధించిన పీఆర్పీ విషయంలోనూ త్వరలో సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగతోపన్యాసం చేయగా.. డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎం.తిరుమలరావులు వివిధ అంశాలపై మాట్లాడారు. జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# సాహిత్య శిఖరం అందెశ్రీకి జర్నలిస్టుల నివాళి

**- ఖమ్మంలో అందెశ్రీకి టిజేఎఫ్ ఘన నివాళులు**
**- జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటు**
**- తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అందెశ్రీ**
**- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు**

ఖమ్మం, నవంబర్ 11, ప్రభాతవార్త :





ప్రజాకవి, తెలంగాణ గేయ రచయిత అందశ్రీ మరణం యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటును మిగిల్చిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అందెశ్రీకి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరహై అందెశ్రీ, జోహార్ అందెశ్రీ అంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవి, సాంబశివరావులు మాట్లాడుతూ.. చదువు రాకపోయినప్పటికీ అద్భుతమైన తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గేయాలు రచించి తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ ఉద్యమంలో అందెశ్రీ మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ పాటలను గుర్తించిన నేటి తెలంగాణ ప్రభుత్వం జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ జాతీయ గేయంగా గుర్తింపునిచ్చి పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అలాంటి మహాకవి అందెశ్రీ నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీజేఎఫ్ జిల్లా నాయకులు రాంశెట్టి విజేత, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, వనం నాగయ్య, మందుల ఉపేందర్, కలవకొలను హారీష్ రాజు, మందటి వెంకటరమణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీశ అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు తిరుపతిరావు, హుస్సేన్, గోవింద్, దూసరి కళ్యాణ్, సాయి, సుధాకర్, గణేష్, యాదగిరి, ఉపేందర్, వంగూరి ఈశ్వరి, వుల్లోజు రమేష్, శ్రీధర్, నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, దండాల ప్రభాకర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, శంకర్, మనోజ్, కొండలు, సతీష్, హరి, బాబు, రాజు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.




## జిల్లా విద్యాశాఖ అధికారిగా చైతన్య జైని

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 11, ప్రభాతవార్త:



జిల్లా విద్యాశాఖ అధికారి గా చైతన్య జైని బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇల్లెందు ఎమ్మెల్యే


ఖమ్మం నవంబర్ 11, ప్రభాతవార్త:



మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేసి, సంక్షేమ కార్యక్రమాలపై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చర్చించారు.

## ప్రాంగణ నియామకాలలో ఎంపికైన 70 మంది ఎస్‌బిఐటి విద్యార్థులు

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 11, ప్రభాతవార్త :



తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన టెలీపర్ఫార్మెన్స్ ప్రాంగణ నియామకాలలో తమ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేశారు. డిజిటల్ బిజినెస్ సర్వీసెస్, ఓమ్ని ఛానల్ కస్టమర్ ఎక్స్ పీరియన్స్ సొల్యూషన్స్ అందిస్తు భారతదేశంలో 90,000 ఉద్యోగులు కలిగిన అతిపెద్ద సంస్థలో తమ విద్యార్థులు స్థానం సాధించడం హర్షణీయం అని తెలిపారు. రానున్న వారం రోజులలో ఆపరేషన్స్ రౌండ్ నిర్వహించి తుది ఫలితాలను వెల్లడిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కస్టమర్ సర్వీస్ అసోసియేట్, కంటెంట్ మోడరేటర్ అనలిస్ట్ హెదాలో ఉద్యోగాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ ,టెలీపర్ఫార్మెన్స్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూటర్ సయాన్ చక్రవర్తి తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన ఉత్సవాలు

**- జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్ రెడ్డి**

ఖమ్మం, నవంబర్ 11, ప్రభాతవార్త:



జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి అన్నారు. 29 వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలను 850 మంది యువ కళాకారులతో జిల్లా స్థాయి కళాకారుల ఎంపికలను విజయవంతంగా నిర్వహించినట్లు యువజన, క్రీడల అధికారి అన్నారు. స్వామీ వివేకానంద చిత్రపటానికి పూల మాలలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు. జానపద నృత్యం గ్రూప్ ఫోక్ డ్యాన్స్, జానపద గేయాలు గ్రూప్ ఫోక్ సాంగ్, వ్యాస రచన, పోస్టర్ తయారీ, వక్తృత్వ పోటీలు, కవిత్వం, ఇన్నోవేషన్ మొదలగు అంశాలలో ప్రదర్శనలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆర్. ఉదయ్ కుమార్, న్యాయ నిర్ణేతలు విచ్చేసిన జాన్, మాలతీ నాయుడు , ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ లెక్చరర్లు కే. రవికుమార్, ఐ. కిరణ్ కుమార్, కే. మధు, బి. శ్రీనివాస్, జి. వీరన్న, యువజన సంఘాల సమితి అధ్యక్షులు ఉమాశంకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తి నడుమ మహా అన్నదానం

**- అతిథులుగా ట్రాఫిక్ సిఐ అప్పల నాయుడు, ఎస్ఐ సాగర్**

ఖమ్మం అర్బన్,నవంబర్ 11(ప్రభాతవార్త):



ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేట బొమ్మ స్వామి గుడి లో అయ్యప్ప స్వాముల భక్తి వైభవం కన్నులపండువగా వెల్లివిరిసింది. మండల దీక్షల ముగింపు సందర్భంగా కాలనీలోని బొమ్మ స్వామి గుడి ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనకీర్తనలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ అప్పల నాయుడు, ఎస్ఐ సాగర్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకులు వారిని సాంప్రదాయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. స్వామివారి దర్శనం అనంతరం సిఐ అప్పల నాయుడు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం గురుస్వామి గొలుసుల తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగింది. శరణు శరణు అయ్యప్ప నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ వేడుకలో గురుస్వాములు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తాడబోయిన రాంబాబు, చింతకాయల అంజయ్య, బరిగల శేఖర్, బార్ అనిల్, కట్ల నరసింహారావు, బండి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 16న మట్టిపువ్వు పుస్తకావిష్కరణ

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:** ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ఈనెల 16న ఆదివారం సాయంత్రం "మట్టి పువ్వు"పుస్తకావిష్కరణ సభ జరుగుతుందని "ప్రజా సంస్కృతి" ద్వైమాసిక సాహిత్య పత్రిక ఎడిటర్ ఎన్.అరుణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ప్రముఖ రచయిత, కవి, సీనియర్ పాత్రికేయులు ఎన్. తిర్మల్ రచనల్లో 14వ పుస్తకంగా విశిష్ట రచన, స్వీయ వచన సంపుటి "మట్టిపువ్వు"పుస్తకంగా రూపుదిద్దుకున్నదని పేర్కొన్నారు. 164 పేజీల పుస్తకంలో 30 అంశాలతో కూడి సమకాలీన సామాజిక వాస్తవికత అంశాలకు అద్దం పట్టేదిగా పుస్తకం ఉంటుందని ఆమె వెల్లడించారు.16న జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జరిగే పుస్తకావిష్కరణ సభకు ప్రముఖ కథా రచయిత సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహిస్తారని, ప్రఖ్యాత సాహితీవెత్త ప్రొ. జయదీర్ తిరుమల రావు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ముఖ్య అతిథులు గా తెలంగాణా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, ప్రముఖ రచయిత జీవన్, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, సిపిఐ యంయల్, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అవునూరి మధు, ఆత్మీయ అతిథులుగా సాహితీ స్రవంతి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కపిల్ రాంకుమార్, వికాస వేదిక జిల్లా కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, ఆప్ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, ప్రముఖ రచయిత సిహెచ్ ఆంజనేయులు, పుస్తక రచయిత ఎన్.తిర్మల్ ప్రసంగిస్తారని ఆమె తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమం లో పలువురు రచయితలు, కవులు, కళాకారులు, శ్రేయోబిలాషులు, సాహిత్య అభిమానులు పాల్గొనిజయప్రదం చేయాలని కోరారు.

# యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11:**

యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకీ నవీన్ అన్నారు. అయన మంగళవారం మణుగూరు లో పార్టీ నాయకులతో కలిసి ఈ నెల 19న సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియాలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లోని యువతకు 4 వేల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 19వ తేదీన మణుగూరు భద్రాద్రి స్టేడియంలో జరుగనున్న మెగా జాబ్ మేళా ను మండలంలోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతదేశంలోని 100 మెగా కార్పొరేట్ కంపెనీలు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని 4వేల ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశం తో సీఎం రేవంత్ రెడ్డి, సింగరేణి సిఎండీ బలరాం తో మాట్లాడి ఇంత గొప్ప అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలకు అందించిన ఘనత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దే అన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో సాంకేతికపరంగా అభివృద్ధి చేయడంతో పాటు ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు వేలాది ఉద్యోగాలు కల్పించిన ఘనత ,చరిత్ర ఒక్క పాయంకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు ఎండి రహీం, మండల నాయకులు గాండ్ల సురేష్, బొజ్జా త్రిమూర్తులు, అప్పన నరేష్, కొర్లకుంట అప్పారావు, వాసంశెట్టి వెంకట్రావు, బత్తుల శీను, దేగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రజెండాను ఆదరించాలి

**- సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి సుధాకర్**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11:**

ప్రతి ఒక్కరూ పోరాటాల చరిత్ర కలిగిన ఎర్రజెండా సిపిఐని ఆదరించాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ కోరారు అయన మంగళవారం మణుగూరు లోని విట్టల్ రావు నగర్ గ్రామంలో సిపిఐ నాయకులతో కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ,ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కోసం తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం కార్మికులు కర్షకులు అణగారిన వర్గాల కోసం నిత్యం సీపీఐ పోరాటాలు కొనసాగిస్తూ అనేక చారిత్రాత్మక పోరాటాలు కొనసాగించిందని ,దున్నే వానికి భూమి నినాదం తో, దొరల గడీలను బద్దలు కొట్టి వేలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దని, తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు మధ్యన చరిత్ర ఎర్రజెండాదని, కార్మికుల పట్ల, కర్షకుల పట్ల, అణగారిన వర్గాల కోసం నిత్యం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని, అధికారం లేకున్నా 100 సంవత్సరాల చరిత్రలో సీపీఐ ప్రజల మనసుల్లో బ్రతికే ఉందన్నారు. సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగుతున్నాయని, ఈ వేడుకల కు ఖమ్మం నగరం ముస్తాబు కానందుని , ఈ వేడుకల్లో 40 దేశాల నుంచి ప్రతినిధులు సుమారు 5 లక్షల మందితో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించిన ఉన్నామని ఈ కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని దీనికోసం మణుగూరు నుండి పెద్ద ఎత్తున ఖమ్మం తరలిరావాలని దీనికోసం అన్ని వర్గాల ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిస్తూ గ్రామ గ్రామాన కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు రాయల బిక్షం, మంద కోటి, బొజ్జ సదానందం, ఐతనమైన వెంకన్న, బోశెట్టి సంపత్,రాములు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ డివిజన్ కేంద్రంగా మధిర

**- డిఈగా బండి శ్రీనివాస్**



**మధిర ప్రభాతవార్త:** విద్యుత్ విభాగంలో మెరుగైన సేవలు అందించేందుకు గాను కొత్తగా మధిర సబ్ డివిజన్ ను ఏర్పాటు చేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం జీవోను విడుదల చేసింది. మధిర నియోజకవర్గాన్ని డివిజన్ గా గుర్తిస్తూ ఎర్రుపాలెం బోనకల్ చింతకాని ముదిగొండ మండలాలను ఈ డివిజన్ పరిధిలో చేర్చారు. నియోజకవర్గంలో ఇప్పటికే కొత్తగా ఐదు సబ్ స్టేషన్లను అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థను నూతనంగా సుమారు రూ 50 కోట్ల అంచనా తో అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజలు చేసిన సంగతి తెలిసిందే. నిరంతరం నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష ్యంగా విద్యుత్ శాఖలో పలు కార్యచరణ చర్యలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. నియోజకవర్గంలో పూర్తి సోలార్ పవర్ ను ఉత్పత్తి చేయడం గృహాలకు ఉచితంగా విద్యుత్తును అందించే పైలెట్ ప్రాజెక్టు కింద సిరిపురం బోనకల్లు కేంద్రాలుగా డిప్యూటీ సీఎం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. దీనితోపాటు నియోజకవర్గంలో మహిళా సాధికారత లక్ష ్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాలను కల్పించే విధంగా ప్రణాళికయుతమైన చర్యలకు ఆయన మధిర నియోజకవర్గం ను ఎంపిక చేసుకోవడం గమనార్హం. ఈ లక్ష్యాల సాధనకు తొలి అడుగుగా చేపడుతున్న పథకాలను నిరంతరం పర్యవేక్షి ంచే బాధ్యతలకు అనుగుణంగా పూర్తిస్థాయి అధికార యంత్రంగాన్ని నియమించారు. ఈ మేరకుడివిజన్ కేంద్రంగా మార్పు చేస్తూ విద్యుత్ శాఖ మంత్రి హోదాలో ప్రభుత్వం ద్వారా జీవో విడుదల చేయడం గమనార్హం. కొత్తగా ఏర్పాటైన మధిర డివిజన్ ఇంజనీర్గా గతంలో తెలంగాణ ఉద్యమ కాలంలో మధిరలో ఏడీఈ గా సమర్థవంతమైన విధులను నిర్వహించి ఈ ప్రాంత ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించి ప్రస్తుతం వైరా డివిజన్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న బండి శ్రీనివాస్ ను మధిర విద్యుత్ శాఖ నూతన డివిజన్ డిఈ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన రేపు విధుల్లో చేరనున్నారు.

## డిసెంబర్ 1న ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఖమ్మం కల్చరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:** డిసెంబర్ ఒకటో తారీకు ఉదయం 10 గంటలకు అల్లీపూరం నందు దైవ కృపా మినిస్ట్రీస్ లోని ప్రార్థన మందిరంలో అద్భుత క్రిస్మస్ ఆరాధన మహోత్సవం ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్నదని మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో అధ్యక్షులు తిమోతి గౌరవాధ్యక్షులు వేముల సత్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రధాన కార్యదర్శి రాంబాబు అధ్యక్షతన గత నాలుగు సంవత్సరాలుగా డిసెంబర్ 1వ తేదిన ఘనంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అందరు దైవ సేవకులు పాస్టర్స్ బిషప్పులు అన్ని ఫెలోషిప్స్ హెడ్స్ పాల్గొని ప్రతిఏటా దేవుని మహిపరిచినట్లుగా ఈసంవత్సరం కూడా గత ఏడాది కంటే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తూ ప్రేమతో అందరిని ఆహ్వానిస్తున్నామని ఈ సెమీ క్రిస్మస్ ఆరాధన కార్యక్రమంలో వర్తమానికులు రాజమండ్రి, కొవ్వూరు ప్రాంతం దొమ్మేరు గ్రామంలోని పరిచర్య చేస్తున్నటువంటి ఇంటర్నేషనల్ స్పీకర్ సహోదరులు రవికుమార్ ఫ్యాషన్ ఫర్ నేషన్ మినిస్ట్రీస్ వారు చక్కని వర్తమానం అందించటానికి ఖమ్మంలో జరిగే సెమీ క్రిస్మస్ ఆరాధన వేడుకలకు వస్తున్నారని అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమన్వయకర్త రాధాకృష్ణ, సలహాదారులు ప్రసాద్ రావు, నరసయ్య, జిల్లా సమన్వయకర్త పానుగంటి రాజరత్నం, ఎర్నెస్ట్ పాల్, జార్జిములర్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.




## పనుల కోసం ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి**

**మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 11:**



మణుగూరు ఏరియా పీకే ఓసీ 2లోని పంపు సెక్షన్ నందు వెల్డింగ్ పనుల కోసం ప్రత్యేక షెడ్ నిర్మాణం చేపట్టాలని మణుగూరు ఏరియా టీ బీ జీ కే ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు అన్నారు. అయన మంగళవారం ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2ను సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ పంపు సెక్షన్ నందు పని చేస్తున్న టెక్నీషియన్లకు ప్రత్యేక గది నిర్మాణం లేకపోవడం వల్ల ఆత్మ గౌరవం చంపుకొని పని చేయవలసి వస్తుందన్నారు.. ఎక్కడ పడితే అక్కడ పెద్ద పెద్ద కేబుల్ లు వేస్తున్నారని సెక్షన్ దగ్గర విధులు నిర్వహణ ఇబ్బందిగా మారింది అన్నారు. సెక్షన్ కు దగ్గరగా మూత్రశాలలు లేకపోవడం వల్ల దూరం గా ఉన్న చోటికి వెళ్ళవలసి వస్తుందని దాని వల్ల సమయం వృధా అవుతుందన్నారు. పవర్ సెక్షన్ పక్కనే పంపు సెక్షన్ వెల్డింగ్ వర్క్స్ జరుగుతున్నాయని వాటి శబ్దం వల్ల ఏకాగ్రత దెబ్బతింటుందని వెల్డింగ్ కోసం ప్రత్యేక షెడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ నెల 19 న మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం లో పెద్ద ఎత్తున జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్మిక పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్ మునిగేల నాగేశ్వర రావు సుద్దాల సంపత్, ముకేశ్ కుమార్, జంగం రాజ్ కుమార్ రవిబాబు, మచ్చ రేవన్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 వరకు స్పెషల్ లోక్ ఆదాలాత్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11:**

మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఈ నెల 15 వ తేది వరకు మణుగూరు కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ జరుగుతుందని మణుగూరు పోలీస్ స్టేషన్ సీ ఐ పాటి నాగబాబు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. మీ మీద కానీ మీకు తెలిసిన వాళ్ల మీద కానీ ఏమైనా రాజీ పడదగిన కేసులు ఉన్నఎడల రాజీ ద్వారా ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడును, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్నట్లైతే వాటిని కోర్ట్ వారు తక్కువ ఫైన్ కట్టించుకుని ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడును కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. దీనికోసం రెస్పాండెంట్ లు మణుగూరు పోలీస్ స్టేషన్ ను సంప్రదించవల్సిందిగా కోరుతున్నట్లు అయన ప్రకటనలో తెలిపారు.

## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెనుబల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిమంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిసి శ్రావణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, బాజీ నాయక్, రైతులు అంకమ్మరావు, రామారావు, శీను, ధనమ్మ, శైలజ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటన పోరాటయోధుడు చంద్ర పుల్లారెడ్డి

## - సిపిఐ ఎంఎల్ నుడేమోక్రసీ మండల సహాయ కార్యదర్శి మోతిలాల్



**ఇల్లందు రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :**

ప్రతిఘటన పోరాటయోధుడు చంద్ర పుల్లారెడ్డి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల సహాయ కార్యదర్శి మోతిలాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొమారారం గ్రామపంచాయతీలో చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ విముక్తికి ప్రతిఘటన పోరాటాలే మార్గమని, రీవి నిజం, నయా రివి నిజం, పార్లమెంటరీ పందాన్ని వ్యతిరేకంగా పోరాటాలను ముందుకు తీసుకెళ్లారాన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఆయుధం పట్టి సాయుధంగా ముందుకు పోయారన్నారు. నవంబర్ 19 హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 41 వ వర్ధంతిని నిర్వహిస్తున్నామని విప్లవ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాలు, సంతు, కృష్ణ, భద్రన్న, నరసన్న, పాపన్న ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# టేకులపల్లి ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో వాహనాలా ముమ్మర తనిఖీ

**టేకులపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :**

టేకులపల్లి మండల పరిధిలోని గోలియ తండా గ్రామపంచాయతీ లో టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయొద్దని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని పరిమితి మించిన వేగంతో వెలవద్దని సూచించారు.రహదారిపై వస్తున్న ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు వారికి



జరిమానాలతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ ఆలకుంట రాజేందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.O విజయవంతం

**ఇల్లందు అర్బన్, నవంబర్ 11, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపు కోసం నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా మంగళవారం సింగరేణి ఇల్లందు ఏరియా పరిధిలోని యై. సి. ఓ. ఏ క్లబ్, ఓల్డ్ కాలనీ నిర్వహించారు. సింగరేణి బొగ్గు గనుల భవిష్యనిధి సంస్థలు సంయుక్తంగా సిఎంపిఎఫ్ పెన్షన్ పొందువారికి, సిపిఆర్ఎంఎస్ కార్డులు గల మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం. కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వీడియో ద్వారా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే విధానాన్ని ప్రదర్శించగా, సింగరేణి మరియు సిఎంపిఎఫ్ అధికారులు, ఉద్యోగులు పాల్గొని, మాజీ ఉద్యోగులకు మొబైల్ ద్వారా స్వయంగా సర్టిఫికేట్ సమర్పించడంలో సహాయం చేశారు. ఇల్లందు ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమ లైఫ్ సర్టిఫికేట్ లను విజయవంతంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ. జి. యం. ఐ. ఇ డి గిరిధర్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, అధికారుల



సంఘం అధ్యక్షులు ఎ.జి.శివ ప్రసాద్, గుర్తింపు సంఘం నుండి రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, దిలీప్ కుమార్, మహేశ్వర్ రావు, బి.నాగేశ్వర్ రావు, జి.సుధాకర్ అన్నీ గనుల సంక్షేమ అధికారులు మరియు విభాగ క్లర్కులు, మాజీ సింగరేణి ఉద్యోగులు, సిఎంపిఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మోలానా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**ఇల్లందు అర్బన్,నవంబర్ 11, ప్రభాతవార్త :**

ఘనంగా మోలానా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, చరిత్ర విభాగము లు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పి ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారత విద్యా వ్యవస్థకు పునాది వేసిన మహానీయుడు అన్నారు. మక్కాలో జన్మించినప్పటికీ భరతమాత ్నసతానుడిగా , భారతీయ జాతీయతను తన ఆత్మగా మలుచుకున్న గొప్ప తాత్వికుడు అన్నారు. అబ్దుల్ కలాం ఆజాద్ మొదటి విద్యా శాఖ మంత్రిగా చేస్తూ విద్యా



వ్యవస్థలో బలమైన పునాదులు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో టి రాజు, డాక్టర్ జి.శేఖర్, డాక్టర్ బి శ్రీదేవి, పి కృష్ణవేణి, బి. సరిత, ఎస్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన

**బూర్గంపహాడ్, నవంబర్ 12, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో మంగళవారం వై ఆర్ జి కేర్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కావేరి మాట్లాడుతూ హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదు అని అన్నారు. నాలుగు మార్గాల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని తెలియజేశారు అవి అసురక్షి త లైంగిక సంబంధాలు రక్తమార్పిడి కలుషితమైన సూదులు చిరంజీవిల ద్వారా హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రుల నుండి పొట్టబోయే బిడ్డలకు సోకుతుందని తెలిపారు. హెచ్ఐవి సోకిన వారిపై చిన్న చూపు వివక్షత చూపించకూడదని



వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యశాలలో హెచ్ఐవి రక్తం పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది రోజా ,గ్రామపంచాయతీ కార్యదర్శి భవాని ,ఏఎన్ఎం ,ఆశ వర్కర్లు, గ్రామస్తులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుగా సిలివేరి సత్యనారాయణ



**ఇల్లందు, నవంబర్ 11 ప్రభాతవార్త :**

భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ అధ్యక్షులుగా సిలివేరి సత్యనారాయణ నియామకమయ్యారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ నియామక ఉత్తర్వులను సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా సిలివేరి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం కాలం నుండి స్వరాష్ట్ర సాధనలో చురుకైన పాత్రను పోషిస్తూ ఎంతో మంది కార్యకర్తలను ఉద్యమ బాటలోకి నడిపించానన్నారు. పార్టీలో నా బాధ్యతను గుర్తించి 2014 నుండి 2020 వరకు ఇల్లందు పార్టీ పట్టణ అధ్యక్షులుగా కొనసాగానని తెలిపారు. మరలా పార్టీ తన సేవలను గుర్తించి మరోసారి పట్టణ అధ్యక్షులుగా నియమించిందని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల పట్ల ప్రజలను మరింతగా చైతన్యం చేస్తూ రానున్న ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ జెండాను ఎగరవేయడమే లక్ష ్యంగా పనిచేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో పదవిని అప్పగించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా తన వెంటే నడుస్తూ పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు హాజరవుతూ సహకరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా మరింత ముందుకు వెళ్తామని తెలిపారు.

# రైతుల గోడును పట్టించుకోని ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు రూరల్, నవంబర్, 11 ప్రభాతవార్త :**

రైతుల గోడును ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టించుకోవడంలేదని సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు అన్నారు. మంగళవారం వారి కార్యాలయంలో మాట్లాడారు. తుఫాను వచ్చి తీవ్రంగా నష్టపోయిన రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతంగంతో భారీ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చామన్నారు. అయినా ప్రభుత్వం కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం రైతులను పరామర్శించడానికి కూడా ఎమ్మెల్యే రాకపోవడం విచారకరమన్నారు. ముకుందాపురం సెంటర్లో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థను అరికట్టాలని న్యూడేమేక్రసీ పార్టీ గత నెల రోజుల నుండి ఆందోళనలో నిర్వహిస్తుందన్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కొంతమంది వ్యాపారులను మార్కెట్ యార్డుకు పిలిపించుకొని చీకటి ఒప్పందాలు చేసుకున్నారన్నారు. రైతుల కోసం పోరాడుతున్న న్యూడెమోక్రసీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అని బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. రైతుల గురించి, వారి సమస్యల గురించి ఎలా పోరాడాలో మీరు మాకు తెలిపే స్థాయిలో లేరని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తెలియజేస్తున్నామన్నారు. పోలీసు యంత్రంగానే ఉపయోగించి మాపై కేసులు నమోదు చేసి రైతాంగ ఉద్యమాన్ని అణిచివేయాలని చూడడం సాధ్యమయ్యే పని కాదన్నారు. కోమారారం, బోడు, ముకుందాపురం సెంటర్లలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.



## ప్రారంభమైన టీచర్స్ శిక్షణా కార్యక్రమం



దమ్మపేట, నవంబర్ 11 (ప్రభాతవార్త):
సాంకేతిక విద్యబలోపేతం కోసం మూడు రోజుల పాటు జరగనున్న శిక్షణా కార్యక్రమంమండల కేంద్రం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏ బుక్ అన్‌డిజిటల్ లెర్నింగ్ అనే అంశంపై దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోనిగణితం, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం మంగళవారంప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంఇఒ కీసరి లక్ష్మి మాట్లాడుతూ ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులందరిని సాంకేతికతలో నిష్ణాతులుగాతీర్చిదిద్దడం కోసం మూడురోజుల పాటు శిక్షణ జరుగుతుందన్నారు. శిక్షణలోనేర్చుకున్న ఎఐ, కోడిరగ్, పైతాన్ అనే అంశాల ద్వారా విద్యార్థులు తరగతిగదిలో డిజిటల్ లెర్నింగ్‌పై ప్రతిభావంతులౌతారని అన్నారు. 6వ తరగతి నుండి9వ తరగతి విద్యార్థులకు స్కూల్ లెవల్‌లో బోధన జరుగుతుందని, టెక్స్ట్‌బుక్స్ కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం టిఉషారాణి, ఆర్‌పిలు రాంబాబు, ఎం భాస్కరావారి, అమృత కుమారి, ఎంవిక్కష్ణారావు, ఎస్ నర్సింహారావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన ఐటిడిఎ పిఓ రాహుల్





అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని రెడ్డిగూడెంలో మంగళవారం ప్రత్యేక హెల్త్ క్యాంప్‌నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్‌సందర్శించి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్‌డాక్టర్ గోపినాద్, ఆర్థోపెడిక్ డాక్టర్ శైలేష్, డాక్టర్ ప్రకాష్,మోనిక, డాక్టర్ వెంకటేశ్వర్లు, నౌసిన్, డాక్టర్లు షాలినిలు పాల్గొన్న625 మందికి



వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా గర్భిణీలు 37 మంది,చిన్నపిల్లలు 66 మంది, కీళ్ళ నొప్పులతో 85 మంది, కంటి సమస్యలతో 36 మంది,ఊపిరి తిత్తుల సమస్యలతో 55 మంది, సాధారణ పరీక్షలకు 155 మంది హాజరయ్యారు.పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఆయుర్వేద మందులు అందజేశారు. ఈ క్రమంలోఐటిడిఎ పిఓ రాహుల్ వైద్య సిబ్బందితో మాట్లాడి విషయాలు తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ సైదులు, డాక్టర్‌చైతన్య, డాక్టర్ పుల్లారెడ్డి, తహశీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఒఅప్పారావు, ఎంపిఒ రామకోటిరెడ్డి, వినాయకపురం వైద్యాధికారి రామ్‌దాస్,సిడిపిఒ, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన



అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 11 (ప్రభాతవార్త):
స్థానిక వ్యవసాయ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్ రహిత, మాదకద్రవ్య రహితసమాజ నిర్మాణం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న సిఐ నాగరాజు మాట్లాడుతూ




నేటి యువతి యువకులు లక్ష్య సాధన వైపుకృషి చేయాలని, తమ తలిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని, మంచి అలవాట్లుఅవలంచించుకోని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ మాట్లాడుతూ కళాశాలచరిత్రలో ఎన్నడూ ర్యాగింగ్ లేదని ఇకముందు కూడా ర్యాగింగ్ జరగకుండ తగినచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులుర్యాగింగ్ బారిన పడకుండా ప్రతీ రోజు ర్యాగింగ్ స్క్వాడ్, యాంటీర్యాగింగ్ కమిటి సభ్యులు పర్యవేక్షి స్తారని తెలిపారు. కళాశాలలో ఎవరైనర్యాగింగ్ చేసిన, మాదకద్రవ్యాలకు సంబందించి చెడు వ్యసనాలు ఉన్నాయనితెలిసిన వారిపై కఠిణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విద్యార్థులుకార్యసిద్ధిలో తమ భవిష్యత్తు ప్రణాళికల సరించి ఆలోచించాలని, పోటిప్రపంచంలో వ్యవసాయ అభివృద్దిలో బాగం కావాలని వారిని ప్రోత్స హించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ యయాతి రాజు, డాక్టర్ ఐవి శ్రీనివాస రెడ్డి, డాక్టర్‌శిరీష, ఎం రాంప్రసాద్, శ్రవణ్ కుమార్, శ్రీజన్, కళాశాల విద్యార్థులు, బోదన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేస్తం, మధ్యాహ్న భోజన తనిఖీ, కొనుగోలు కేంద్రాలు తనిఖీలు

.. రాజాపేట, నవంబర్ 11, (ప్రభాతవార్త
రాజపేట మండలంలో పలుచోట్ల జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మొదటగా బొందుగులలోని నేస్తం టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక పరిశీలన, మధ్యాహ్న భోజన తనిఖీ, ఎరువుల దుకాణాల ఆకస్మిక సందర్శన కార్యక్రమాలు బృందం చేపట్టింది.విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి సూచించారు. మంగళవారం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. బొందుగుల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు చేరవేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రాజపేటలోని ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లు, స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను సరఫరా చేయాలన్నారు. ఆయన వెంట ఏవో పద్మజ, ఏ ఈ ఓ లు భభిత, వినిత, ప్రణీత, ఆంజనేయులు ప్రిణీత ఉన్నారు




## భక్తాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక సమారాధన



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11 (ప్రభాతవార్త):
కార్తీక మాస పర్వదినాలను పురష్కరించుకొని పట్టణ సమీప వెంకమ్మ చెరువుగట్టుమీద వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారంకార్తీక మాస వన సమారాధన



మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాస్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిపారు. పురోహితులురఘునందశర్మ ఆధ్వర్యంలో పూజా క్రతువులు జరిపారు. మధ్యాహ్నం స్వామివారిసన్నిధిలో నిర్వహించిన కార్తీక వన సమారాధనకు చుట్టు పక్కల ప్రాంతాలకుచెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలుజరిపి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నిఏర్పాట్లు చేయగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## నేడు దమ్మపేటలో విద్యుత్ అంతరాయం

దమ్మపేట, నవంబర్ 11 (ప్రభాతవార్త):
నేడు అనగా బుధవారం దమ్మపేట మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందనివిద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలపల్లివిద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల నేపధ్యంలో ఉదయం 9గంటల నుండిమధ్యాహ్నం 1 గంట వరకూ మండలంలోని దమ్మపేట, మందలపల్లి, రంగువారిగూడెం,గాంధీనగరం ఫీడర్‌లలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. కావున ఆయాప్రాంతాల వినియోగదారులు, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## అందెశ్రీ మరణం తీరని లోటు

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 11, (ప్రభాతవార్త :



ప్రజా కవి, ప్రజా గాయకుడు అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్యానికి, కళ రంగానికి తీరని లోటు అని యువ భారతి సాహిత్య సాంస్కృతిక కళా సమితి అధ్యక్షులు గుంటి పిచ్చయ్య అన్నారు. మంగళవారం దివంగత గాయకుడు తెలంగాణ సాహిత్య ప్రముఖుడు అందెశ్రీ సంతాప సభ పట్టణంలోని టౌన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సాహిత్య పోరు బాట లో అందెశ్రీ పాత్ర ఎంతో ఎనలే నిది అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్ర మంలో స్పందన నాట్యకళా మండలి అధ్యక్షులు కొట్టు బాబు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్,గోపనబోయిన వెంకటే శ్వర్లు, ఆకుల రాము, సాహిత్య అభిమానులు, కళాకారులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేయాలి

నేరేడుచర్ల నవంబర్ 11 (ప్రభాతవార్త
సంఘటిత, అసంఘటిత రంగాలలో పని చేసే కార్మికుల హక్కుల కోసం దేశ వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు చేస్తామని మండల సిఐటియు సంఘం గౌరవ అధ్యక్షులు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సిఐటియు మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకరావాలని ప్రయత్నిస్తే దేశ వ్యాప్తంగా సమ్మెలు, ఉద్యమాలు చేసి వాటిన ఆపగలిగామని అన్నారు. కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక్క సిఐటియు అన్నారు.




రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, కొండ పల్లి వరలక్ష్మి, వెంకన్న, శ్రీను, జానీ, రవీందర్, ఆటో, భవన నిర్మాణ కార్మికులు, మిల్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించే తగిన చికిత్స అందించాలి

ఏన్కూరు,నవంబర్ 11, (ప్రభాతవార్త)

:క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన చికిత్స అందేలా సహాయ సహకారాలు అందించాలని జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని జన్నారం గ్రామపంచాయతీలో క్షయ వ్యాధిగ్రస్తుల గృహాలను ఆయన సందర్శించి..క్షయ వ్యాధికి మందులు వాడుతున్న వ్యక్తికి మనోధైర్యాన్ని క ల్పిస్తూ వారికి అందుతున్న సేవలు గురించి తెలుసుకుంటూ బలమైన ఆహారం తీ సుకోవాలని ఆయన సూచించారు.క్షయ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్సను ప్రా థమిక ఆరోగ్య కేంద్రం నుండి అందిస్తామని ఆయన అన్నారు.ప్రభుత్వం నుండి అం దే అటువంటి సహాయ సహకారాలను అందేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా సిబ్బందికి..తగిన సలహాలు..సూచనలు అందజేశారు.మండల కేంద్ర మైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన



సందర్శించి.. ల్యాబ్ ను పరిశీలించి..కేసుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులు..రిజిస్టర్ల ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు తో జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ..టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని క్షయ వ్యాధిగ్రస్తులను ప్రతిరోజు సందర్శించి వారికి మందులతో పాటు మనోధైర్యాన్ని..నమ్మకాన్ని కల్పించాలని..అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది కూడా ప్రతి 15 రోజులకు ఒకసారి క్షయ వ్యాధిగ్రస్తులను సందర్శించి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ఆయ న అన్నారు.ప్రతి ఒక్కరికి క్షయ వ్యాధి లక్షణాలను స్క్రీనింగ్ చేసి క్షయ నిర్ధారణ ప రీక్షలకు పంపించాలని తద్వారా ప్రతి గ్రామ పంచాయతీని క్షయ రహిత పంచాయతీ గా..ఏన్కూరు మండలాన్ని క్షయ రహిత మండలంగా తీర్చిదిద్దగలమని ఆయన అ న్నారు.మండలంలో ఎవరైనా ఎన్జీవోస్ దాతలు ఉంటే ముందుకు వచ్చి క్షయ వ్యాధి గ్రస్తులకు న్యూట్రిషన్ సపోర్ట్ ను అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డాట్ ప్లస్ టిబిహెచ్‌వి సూపర్వైజర్ వై సురేష్,పీహెచ్ఎన్ హెచ్ ఎస్ గో పాలకృష్ణ,ఎం ఎల్ హెచ్ పి సాయికుమార్,ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల వెంకట ర మణ,ఫార్మసిస్ట్ నీరజ,ఏఎన్ఎంలు,ఆశాలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానం పొందాలి

కారేపల్లి నవంబర్ 11 (ప్రభాతవార్త)

విద్యార్థులు తమకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానం పొందాలని సింగరేణి మండల తాసిల్దార్ఏ రమేష్ అన్నారు. సింగరేణి మండలం మైనార్టీ స్కూల్ యందు జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్వో మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక దశలో విద్యార్థులు ఎంతో కష్టపడి విద్యనభ్యసిస్తే వాడి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చిన వారవుతారన్నారు. విద్యార్థులు నూరు శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి మంచి పేరు



తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పట్టుదల ఉంటే తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు ఈ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయ సిబ్బంది అందరూ మహిళలేనని మీరు కూడా కష్టపడితే అదే స్థాయిలో ఉండవచ్చన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మార్వో శాలువ కప్పి సన్మానించి షీల్డ్ అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన రెండు ప్రదర్శనలు ఆహుతులను ఆకర్షించాయి. ప్రధానంగా విద్యార్థులు చదువుకునే దశలో విద్యపై నిరక్ష ్ల్య చేస్తే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వస్తాయో తెలిపిన ప్రదర్శన ఆకట్టుకుంది. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల అభిప్రాయాలకు అనుగుణంగా విద్యను కొనసాగించాలని లేకపోతే పిల్లలు ఎలా ఇబ్బందులు పడి తన ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపిన ప్రదర్శన ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో కారేపల్లి ట్రైనీ ఎస్ఐ ఎన్ నవిత మాజీ హెచ్ఎం మాజీ ప్రధానోపాధ్యాయులు ఎండి బాబు కళాశాల ప్రిన్సిపల్ డి సావిత్రి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ 'కాపస్ కిసాన్' తో నేరుగా లాభం

కారేపల్లి నవంబర్ 11 (ప్రభాతవార్త)

రైతులకు ప్రయోజనం చేకూరే కాపస్ కిసాన్ మొబైల్ యాప్ ద్వారా రైతులకు లాభం చేతురే అవకాశం ఉందని ఇల్లందు వ్యవసాయ శాఖ అధికారి గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్ అన్నారు. మంగళవారం మాట్లాడుతూసింగరేణి అప్పయ్యగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ లక్ష్మీ ృ కొటెక్స్ జిన్నింగ్ మిల్ నందు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వారివే గడచిన రెండు సంవత్సరాలుగా రైతుల పత్తి విక్రయాలకు సంబంధించి సిసిఐ (సిసిఐ) కొనుగోలు కేంద్రాలు రైతులకు న్యాయమైన ధరలు అందేలా చేస్తున్నట్టు తెలిపారు.202324 ఆర్థిక సంవత్సరంలో 1, 150 మంది రైతుల నుండి మొత్తం 32,725.10 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా, 202425 ఆర్థిక సంవత్సరంలో 1,629 మంది రైతుల నుండి 43,293.45 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రాబోయే 202526 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం చేపట్టిన "కాపస్ కిసాన్" మొబైల్ యాప్ రైతులకు మరింత పారదర్శకంగా నేరుగా లాభదాయకంగా ఉండ నుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి విక్రయానికి సంబంధించిన వివరాలను నేరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. దీంతో మధ్యవర్తుల దళారులను చెక్ పెట్టి రైతులకు నేరుగా లాభం చేకూరే అవకాశం ఉంటుంది.అధికారులు రైతులకు సూచిస్తూ, పత్తి విక్రయానికి తీసుకురావడానికి



ముందు తేమ శాతం 12!! కంటే తక్కువగా ఉంచే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తక్కువ తేమ ఉన్న పత్తికి మంచి ధర లభిస్తుందని చెప్పారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ హెల్ప్ డెస్క్‌లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైతులకు సేవలు అందిస్తాయి. మంచి నాణ్యత కలిగిన పత్తిని తక్కువ తేమతో సిసిఐ కేంద్రాలకు తీసుకువచ్చి అధిక లాభాలు పొందాలని




## సైదమ్మకు నివాళులర్పించిన టిడిపి నేతలు

కారేపల్లి నవంబర్ 11 (ప్రభాతవార్త)



సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నేత నాగళ్ళ రామారావు సతీమణి సైదమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు మంగళవారం ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కేటినేని హరీష్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి సింగరేణి మండల టిడిపి అధ్యక్షులు మండపూడి శ్రీనివాసరావు నివాళులర్పించారు. సీనియర్ నేత నాగళ్ళ రామారావు ఎన్నో సంవత్సరాలుగా టిడిపి పార్టీలో కొనసాగుతూ పార్టీ కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్న కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నేతలు తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కారేపల్లి మాజీ సర్పంచ్ బోడ మోహనకృష్ణ హమాలి సంఘం నాయకులు జగ్గాని రాజు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో.కారేపల్లి గ్రామఅధ్యక్షులు,కొండలరావు, మాదారం,అధ్యక్ష కార్యదర్శులు కోయ శేషయ్య నాగండ్ల నాగేశ్వరరావు, కిలారు వెంకటేశ్వర్లు, కాసాని,లక్ష్మీ ృనారాయణ, షేక్ బందేల్లి, పాపినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు,

## మత్స్య సొసైటీ నూతన కార్డుల పంపిణీ.



కారేపల్లి, నవంబర్ 11, (ప్రభాతవా

గేట్ కారేపల్లి పెద్ద చెరువు చేపల సొసైటీ నూతన సభ్యుల గుర్తింపు కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పెద్ద చెరువు గిరిజన మత్స్యశాఖ సొసైటీ నూతన సభ్యులుగా 21 మంది అర్హత పొందినారు. వారికి గేటు కారేపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ ప్రాంగణంలో సభ్యత్వ కార్డులను గ్రామపంచాయతీ సెక్రటరీ కె. అనూష కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి, గ్రామ పెద్దల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిని తిరుపతయ్య, చెరుకూరు వెంకటేశ్వర్లు జక్కుల కుమార్, భానోత్ నాగార్జున, సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామారావును హత్య చేసిన దుండగులను అరెస్ట్ చేయాలి


కామేపల్లి, నవంబర్ 11 (ప్రభాతవార్త):

సిపిఎం నేత సామినేని రామారావును హత్య చేసిన దుండగులను తక్షణమే అ రెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని సిపిఎం నాయకులు విజయం నాగ భూషణం డిమాండ్ చేశారు.క పింజరమడుగు గ్రామంలో సామినేని చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. బాదావత్ శ్రీనులు మాట్లాడు తూ సామినేని రామారావును హత్య చే యటం సరి అయింది కాదన్నారు. హత్య జరిగి 12 రోజులైనా పోలీసులు దుండగులను అరెస్టు చేయకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం


# గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడలుప్రారంభం

వైరా రూరల్ నవంబర్ 11( ప్రభాతవార్త )

తెలంగాణ బీసీ గురుకుల మహాత్మ జ్యోతి జ్యోతిరావు పూలే విద్యాసంస్థల జిల్లాస్థాయిలో ఆటలుఅట్టహాసంగాప్రారంభమయ్యాయి.బాలురుకుక్నష్ణా పురంలోని బోనకల్ జూనియర్ కాలేజీలో బాలికలకురెబ్బావరంలోని ముసలి మడుగు స్కూల్ వేదికగా పోటీలను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాఆర్సీఓ చింతమల్ల రాంబాబు, ఖమ్మం జిల్లా డీసీఓ ఎం సుష్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాడీసీఓ వి. బ్యూలారాణిజ్యోతిప్రజ్వలనచేసిక్రీడలనుప్రారంభించారు. ఒలింపిక్స్ టార్చ్ ను వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఆర్సీఓ రాంబాబు విద్యార్థులతో



కలిసివాలీబాల్ మ్యాచ్ ను ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. 19 సం వ త్స రా ల లోపువిభాగంలో ప్రతి కళాశాల నుంచి 20 మంది విద్యార్థులు, 14 సంవత్స రాల లోపువిభాగంలో ప్రతి పాఠశాలనుంచి25 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆర్సీఓరాంబాబు తెలిపారు. మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాసంస్థల నుంచి 520మంది బాలురు, 520 మంది బాలికలు పోటీల్లో పాల్గొన్నారని తెలియజేశారు. ఈనెల11 నుంచి 13వరకుపోటీలుజరగనున్నాయని, విజేతలకు అవార్డుల



ప్రదానోత్స కార్యక్రమం గురువారం నిర్వహించను న్నామన్నారు. రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్,షాట్ పుట్, డిస్క్ త్రో, కబడ్డీ, కోకో, వాలీబాల్, టెన్నికాయిట్, చెస్తదితర పోటీలను నిర్వహిస్తున్నా మన్నారు. అలాగే ఈనెల15నుంచి25 వరకుజిల్లాస్థాయిలోసాంస్క ృతికసాహిత్య, వ్యాసరచన, చిత్రలేఖనం వంటితదితర పోటీలను కూడానిర్వహి స్తామని పేర్కొన్నారుఈ పోటీల్లో ఉత్తమప్రతిభకనబరిచిఎంపికైనవిద్యార్థులు వచ్చేనెల రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కల్చరల్ కార్నివాల్ లో పాల్గొంటారనిఆర్సీఓ రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొసలిమడుగు ప్రిన్సిపాల్ కే.రాధిక పాల్గొన్నారు. కాగా, ఈ నెల6నుంచి8వతేదీవరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయిలో జరిగిన అండర్17 విభాగంలో కూసుమంచి బాయ్స్ స్కూల్,మొసలిమడుగు గర్ల్స్ స్కూల్ ఓవరాల్ ఛాంపియన్గా నిలిచాయి.

## నూతన జి.ఎంను సన్మానించిన సింగరేణి బాధితులు...

**సత్తుపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:**



సత్తుపల్లి సింగరేణి ఏరియాకి నూతనంగా నియామకమైన జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు సమాచార హక్కు చట్టం యాక్టివిటీ సొసైటీ 2005 రాష్ట్ర వైస్ చైర్మన్ వైస్ నందు నాయక్ ఆధ్వర్యంలో బాధిత గ్రామాల సభ్యులు మంగళవారంమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నందు నాయక్ మాట్లాడుతూ సింగరేణి గనుల పరిసర ప్రాంత ప్రజలు ఏళ్ల తరబడి అనేక సమస్యలతో పోరాడుతున్నారని, తమ బాధలు విన్నవించుకోవడానికి సత్తుపల్లి ప్రాంతంలో సంబంధిత అధికారుల లోపం ఉండేదని, సత్తుపల్లి ని సింగరేణి ఏరియాగా ఏర్పాటు చేసి జనరల్ మేనేజర్ నియామకం చేయడం ఆనందంగా ఉందన్నారు. జి.ఎం ఆధ్వర్యంలో ఇబ్బందులకు గురవుతున్న గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ గనులు తవ్వకాలసమయంలో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురి కావడం సహజమని, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ఇస్రార్ అహ్మద్ (సత్తుపల్లి), విప్పుపువ్వు. అప్పారావు, రేజల్లకావత్. ప్రసాద్ (ఆర్.టి.ఐ స్టేట్ అడ్వకేట్), హలవత్. అర్జున (రుద్రాక్ష పల్లి), మారోజు. అశోక్(అంబేద్కర్ నగర్), తదితరులు పాల్గొన్నారు.




## మండల స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు...

**సత్తుపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పాత సెంటర్లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో టీ శాట్, తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల విద్యార్థినీ విద్యార్థులకు ఎంఈఓ నక్క రాజేశ్వరరావు, హెడ్మాస్టర్ శైల కుమారి ల ఆధ్వర్యంలో సోమవారం ఈ దిగువ తెలిపిన అంశాలపై ప్రతిభ పోటీలునిర్వహించారు. 1,విద్యార్థుల క్రమశిక్షణలో తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన, 2,మానవత్వం ,సమానత్వం అనే అంశంపై వక్తృత్వం పోటీ3, సైన్సు, మాథ్స్ ,తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తదితర సబ్జెక్టులపై క్విజ్ పోటీ లను నిర్వహించారు. పై పోటీల్లో ఈ దిగువ తెలిపిన పాఠశాల ల విద్యార్థిని ,విద్యార్థులు గెలుపొందగా వీరికి బిగ్ హెల్ప్ పర్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా బహుమతులు అందించటం జరిగింది. వ్యాసరచనలో మొదటి బహుమతి కెఫ్ జశ్విత అయ్యగారుపేట హైస్కూల్ , ద్వితీయ బహుమతి పి కారుణ్య తుంబూరు హై స్కూల్, వాక్తృత్వపోటీలో ప్రథమ బహుమతి పి దుర్గా చరణ్, జిల్లా పరిషత్ ఎన్టీఆర్ నగర్, ద్వితీయ బహుమతి సిహెచ్ తులసి సత్తుపల్లి పాత సెంటర్, క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి ఎన్టీఆర్ నగర్ హై స్కూల్ టీం, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ బాలికలు అయ్యగారుపేట, మూడో బహుమతి కాకర్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ,పాఠశా లలు బహుమతులుగెలుచుకున్నారు . ఈ పోటీపరీక్షలను సత్తుపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు టి ప్రసాద్ దిగ్విజయంగా నిర్వహించగా గెలుపొందిన విజేతలకు ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, హెడ్ మాస్టర్ శైల కుమారిలు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువేము రత్నాకర్, యాకూబ్, రమణమ్మ, వి నాగమణి, జి వెంకటరమణ, శ్రీను, జి మురళి, కృష్ణారావు, అక్బర్, తేజస్విని, శ్రీదేవి, వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు హాజరైనారు.

## సర్వే జరిపిన భూములను పరిశీలించిన సిపిఎం బృందం

**పెనుబల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పార్థసారథి పురం, గౌరారం రైతులతో కలిసి గౌరారం రెవిన్యూ లోని సీతారామ ప్రాజెక్టు కాలువల సర్వే జరిపిన భూములను సిపిఎం నాయకులు పరిశీలించారు. మంగళవారం జరిపిన ఈ సర్వేలో 20 మంది రైతులతో కలిసి తెలంగాణ రైతు సంఘం పెనుబల్లి మండల అధ్యక్షులు చిట్టిమొదుల. కృష్ణయ్య, పెనుబల్లి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గాయం. తిరుపతి రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల.విఠల్ రావు,చిమట.విశ్వనాథం,తదితరులు పరిశీలించారు. ఈ పరిశీలనలో కాలువల సర్వే సక్రమంగా లేదని, ఆ భూముల యొక్క 37 మంది రైతులు వాపోతున్నారని వారన్నారు. ముఖ్యంగా సేలం సాగర్ (ఊట చెరువు) నుండి రైతులకు నీరు అందించే కాలువ నిరుపయోగంగా పడి ఉన్నారు. దీనిని ప్రభుత్వం ఉపయోగించుకుంటే అట్టి రైతుల భూములు పోకుండా రైతుల బోర్లు, మోటార్లు కూడా పోకుండా ఉంటాయి అని అంతే కాకుండా రెండు చోట్ల రోడ్లకు రెండు భారీ వంతెనలు కట్టే పని లేకుండా రెండు కిలోమీటర్ల కాలువను ఉపయోగించుకోవచ్చని, రైతులకు ఇచ్చే నష్టపరిహారం కూడా ఇచ్చే అవసరం లేదు అని,కొత్తగా కాలవ నిర్మాణం గానీ, బ్రిడ్జిల నిర్మాణం గానీ చెపట్టే పని ఉండదని దీని వలన ప్రభుత్వానికి కోట్లాది రూపాయల వ్యయం కలిసి వస్తుందని రైతులు తెలిపారు. రైతులకు, ప్రభుత్వాలకు మేలు జరిగే విధంగా సర్వేలు చేయాలని, పెనుబల్లి మండల రైతు సంఘం, సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ సమస్యపై పెనుబల్లి మండల ఎమ్మార్వోకి, ఆర్డీవో కి వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయించడం జరిగిందని వారన్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- సిసిఐ పత్తి కొనుగోలు, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్, శ్రీనివాసరెడ్డి**

**కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:**



రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పత్తి, ధాన్య కొనుగోళ్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం తల్లాడ, కల్లూరు మండలాల్లో అదనపు కలెక్టర్ పర్యటించి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, తల్లాడ మండల కేంద్రంలో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. పత్తి కొనుగోళ్లను పరిశీలించి, ట్యాబ్ ఎంట్రీ, పంట నమోదులను తనిఖీ చేశారు. కొనుగోలుకు వచ్చిన పత్తిని తేమ యంత్రంతో తేమ శాతం పరిశీలన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతులకు సహకరించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ తన పర్యటనలో తల్లాడ మండలంలోని నూతనకల్, రంగంబంజర, కల్లూరు మండలంలోని లింగాల, పుల్లయ్య బంజర గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రోజుకు ఎంతమేర ధాన్యం కేంద్రాలకు వస్తున్నది, ఎంతమేర రవాణా చేస్తున్నది, రైతులకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. రైతులతో మాట్లాడి, కొనుగోళ్లలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని రావాలని రైతులను కోరారు. అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే చేపట్టాలని, రైతులకు వారి ధాన్య మొత్తం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఎమ్మార్వో పులి సాంబశివుడు, అధికారులు తదితరులు ఉన్నారు.

## సత్తుపల్లి విద్యార్థు లు జిల్లా స్థాయి లో ప్రతిభ ...

**సత్తుపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త:**

టీ శాట్, తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో మండల స్థాయి లో నిర్వహించిన వక్తృత్వము క్విజ్ మండల స్థాయిలో నిర్వహించిన రెండు విభాగాలలో జిల్లా పరిషత్ ఎన్టీఆర్ నగర్ రెండు విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. మంగళవారంజిల్లాస్థాయిలో పాత డీఈఓ ఆఫీస్ నందు ఖమ్మం లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో కూడా డిబేట్ లోపి.దుర్గా చరణ్ , క్విజ్ పోటీలో విమల కిరణ్ దుర్గ చరణ్ లు ద్వితీయ స్థానం సాధించి సత్తుపల్లి ని జిల్లా స్థాయి లో విద్యార్థులు నిలిపారు. విజేతలకు ఈ సందర్భంగా అధికారులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో పాఠశాలకు పేరు తెచ్చినందుకు పాఠశాల హెడ్మాస్టర్ రామ్మోహన్ రావు మండలవిద్యా శాఖధికారి నక్క రాజేశ్వరరావుకాంప్లెక్స్ హెడ్మాస్టర్ఆర్. శైలకుమారి ఉపాధ్యాయులుఅభినందనలు తెలిపారు.



## ప్రజా ఉద్యమాల సారథి సిపిఐ 100 వసంతాల సభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు**

**కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:**



దేశ స్వతంత్రం కోసం దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం, భుక్తి కోసం, పీడిత జన విముక్తి కోసం కార్మిక వర్గ రక్షణ కోసం కష్టజీవులకు అండగా 100 సంవత్సరాల క్రితం 1925 డిసెంబర్ 26వ తారీఖున ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవ బహిరంగ సభ డిసెంబర్ 26వ తేదీ 5 లక్షల మందితో నిర్వహించబడుతుందని, దీన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం కల్లూరు లో బహిరంగ సభ నిమిత్తం విరాళాలు వసూలు చేస్తూ కల్లూరు లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో 100 సంవత్సరాలు గలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని దేశం కోసం దేశ ప్రజల కోసం రైతుల కోసం ఎందరో అమరవీరులు త్యాగాలతో వంద సంవత్సరాలుగా ముందు సాగుతున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయిందని సామాన్యుడు బతకలేని పరిస్థితిలో ధరలు పెరిగిపోయాయని దేశంలో విచ్ఛిన్నకర శక్తులు దేశ రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే పద్ధతుల్లో పరిపాలన సాగుతుందని లౌకిక భారతదేశాన్ని కాపాడుకోవడానికి కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిందని రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయటం ద్వారా ఈ దేశంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వేమురాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక దందా..

**జక్కేపల్లి యేటి నుంచి విచ్చలవిడిగా రవాణా.**

**.ఇందిరమ్మ ఇండ్లకోసం అంటూ బుకాయింపు**

**యథేచ్ఛగా ప్రతిరోజు వందల ట్రిప్పుల తరలింపు..**

**పట్టపగలే పట్టించుకునే నాథుడు**

**కరువుప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..**

**చోద్యం చూస్తున్న మైనింగ్, పోలీస్, రెవెన్యూ**

**అధికారులు..మామూలుగా వదిలేయడంపై**

**వెల్లువెత్తుతున్న విమర్శలు**

*కూసుమంచి, నవంబర్ 11 (ప్రభాతవార్త)*

కూసుమంచిలోని జక్కేపల్లి గ్రామం శివారులోని పాలేరు యేట్లో ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. ప్రతి రోజు వందల ట్రాక్టర్ల ఇసుక బహిరంగంగా తరలిస్తున్నా కనీసం ఒక్కట్రాక్టర్ పైన కనీసం కేసు నమోదు కానీ, సీజ్ చేయడంకానీ జరగపోవడం మండల ప్రజలను ఆలోచనలో పడేసింది. మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తు న్నారని పలు విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రతిరోజు జరుగుతున్న ఈ తతంగం మండ లకేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురునుంచే ట్రాక్టర్లలో తరలిపోతుంటే మాకెందుకులే అని నిమ్మకుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్త తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ, ఖజానాకు గండికొడుతున్న అక్రమా ర్కులపై చర్యలు తీసుకోకపోవడంలో అధికారుల అలసత్వం ఇందుకు నిదర్శనంగా స్పష్టమవు తుంది. నిబంధనలకు పాతరేసి రేయింబవళ్లు ఇసుకను తోడేస్తూ వందల ట్రాక్టర్లలో తరలిస్తు న్నారు. యేట్లో ఇసుక దోపిడీ జోరుగా జరుగు తోంది. యేటి ఒడ్డున ఉన్న బోర్లు, బావులు అడుగంటుతున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలు



వినిపిస్తున్నాయి. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో ఇసుక దందాపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం... యేట్లో అడ్డుగా బాటలు నిర్మించి..యేటి ఒడ్డున, ఇసుక మేటల వద్ద ప్రైవేటు వ్యక్తుల్ని నియమించిమరీ ట్రాక్టర్ల రాకపోకలు, లావాదేవీల వివరాలు బహిరంగంగా నిర్వహించడం ఇక్కడ కొసమెరుపు. ఒక్కో ట్రాక్టర్లో 4 నుంచి 5 టన్నుల వరకు తరలిస్తూ ట్రిప్పు రూ.5వేలనుంచి, దూరాన్ని బట్టి రూ.7500 వరకు విక్రయిస్తూ సొమ్ము దండుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరు చెబుతూ బుకాయిస్తూ తమపని తాము కానిస్తున్నారు. అసలు ఇంది రమ్మ ఇండ్లకు 1 ట్రిప్పు అనుమతి ఇస్తే..వంద ట్రిప్పులు దందా జరగడం ఇక్కడ ప్రత్యేకత.. జక్కేపల్లి ప్రాంతంలో నిబంధనలు అమలవ్వక పోవడం వెనుక అధికార, ప్రతిపక్ష ముఖ్య నాయకుల ఒత్తిడి ఉందన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. మితిమీరిన వేగానికి అమాయకులు బలి..అక్రమంగా సొమ్ము చేసుకునేందుకు పన్నిన పన్నాగంలో భాగంగా ఇసుకాసురులు ట్రాక్టర్ లోడ్ కాగానే లేడికి లేచిందే పరుగు అనే చందంగా రహదారిపై మితిమీరిన వేగంతో వెళుతూ ఎదురుగా వచ్చే, వెనుకనుంచి వచ్చే వాహనదారులకు దడపుట్టిస్తున్నారు. ఈ క్రమంలో అనేక సార్లు ఇసుకట్రాక్టర్లు ఢీకొని ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలూ లేకపోలేదు. ఇటీవల కాలంలో కూసుమంచి నేలకొండపల్లి ప్రధానరహదారిలో ఇసుకట్రాక్టర్ బోల్తా పడిన ఘటన



చోటుచేసుకుంది. ఇసుక ట్రాక్టర్ల హోరుతో జక్కేపల్లి నుంచి కూసుమంచి మండలకేంద్రానికి ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావాల్సిన పరిస్థితి నెలకొంది.కొమ్ముకాస్తున్న లోకల్ లీడర్లు...?ఇంత దందా కొనసాగడానికి జక్కేపల్లి, పరిసర ప్రాంతాలలో కొద్దోగొప్పో పేరు పొందిన అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ నాయకులే సూత్రధారుగా మారి ఈ అక్రమవ్యాపారానికి అండగా ఉంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నాయకులు ట్రాక్టర్ల యజమానులనుంచి పెద్ద మొత్తంలో మామూళ్ల రూపంలో వసూళ్లు చేసి, తాము సంబంధిత అధికారులందరికీ ముట్టచెబుతాం...మీ పని మీరు కానిచ్చుకోండి...అని భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఇంత దందా జరుగుతుంటే కనీసం రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం బలాన్ని చేకూరుస్తుంది.తహసీల్దార్ వివరణ...జక్కేపల్లి రీచ్ పరిధినుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న విషయంపై

తహసీల్దార్ రవికుమార్ ను వివరణ కోరగా..ప్రభుత్వం నుంచి డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయంనుంచి కూపన్లు ఇస్తున్న మాట వాస్తవమేని, యేట్లో ఐకేపీ సిబ్బంది తాము ఇచ్చిన కూపన్లను సరిచూసుకుని ఇసుక లోడ్ చేసి పంపిస్తు న్నారన్నారు. మరి కూపన్లు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా పోలీస్, మైనింగ్, రెవెన్యూ అధికారులం క్షేత్రపరిశీలన చేపట్టి అక్రమంగా తరలించే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచమన్నారు. కేసులు నమోదు చేసి, ట్రాక్టర్లు సీజ్ చేస్తామని తెలిపారు.

# సిఐటియు మండల కన్వీనర్‌గా వశపొంగు వీరన్న

*తిరుమలాయపాలెం, నవంబర్ 11(ప్రభాత వార్త)*

కార్మికుల హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్ రావు అన్నారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో నిర్వహించిన సిఐటియు ఎనిమిదో మండలం మహాసభకు మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి కార్మికులకు అన్యాయం చేసిందని తెలిపారు.కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను



అవలంభిస్తూ ఇన్సూరెన్స్, టెలికాం రంగాలను ప్రైవేటుపరం చేస్తుందని ఆరోపించారు.బ్యాంకుల్లో సైతం ప్రైవేట్ పెట్టుబడుదారులను పెద్ద ఎత్తున ఆహ్వానించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంబిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ మాత్రమే పోరాడుతుందన్నారు. మహాసభలో 10 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.అనంతరం సిఐటీయు నూతన మండల కన్వీనర్ గా వశపొంగు వీరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులుగా పద్మ,సారిక, శ్వేత,జయమ్మ,మంజుల ఎస్.కె పాషా,బషీర్ ఉప్పలయ్య, సంగయ్య,పద్మ, ఉపేంద్ర, ఉప్పమ్మ,మల్సూరు అంజయ్య, ఉపేందర్, ఆంజనేయులు,నాగేంద్ర,లత, సైదమ్మ, మోనిక, సరస్వతి,శాంతమ్మ, అశోక్,ఉపేందర్ లింగయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దిన్, మండల ఇంచార్జీ జిల్లా ఉపేందర్,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ కోదండ రాముడి లక్ష పుష్పయాగం...

**... తిరుమలలో పోలి ఉండే విధంగా పుష్ప యాగం...**

**.. ప్రత్యేక హోమాలు, చక్రస్నానం,**

*నేరేడుచర్ల నవంబర్ 11*

ప్రభాతవాప్తరమశివుడికి, విష్ణువుకి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం సందర్భంగా నేరేడుచర్ల ని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం తిరుమలలో పోలి ఉండే విధంగా నేత్రపర్వంగా అంగరంగ వైభవంగా లక్ష పుష్పయాగాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం శ్రీరామ నరసింహ తేజ. అర్చకులు సత్యనారాయణ ఆద్వర్యంలో గోపూజ నిర్వహించి స్వామి వారిని పుష్పాలతో పల్లకి మీద కల్యాణం మండపంలోకి తీసుకవచ్చిరాముడు, సీత, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. 14 రకాల పూలతో పాటు తులసి, మరమంతో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగాలక్ష పుష్ప యాగాన్ని చేయడంతో స్వామి వారి పీఠం మొత్తం పూలతో నిండిపోయింది. మొదటవిశ్వక్సే నారాధన, పుణ్యాహం, చతుర్థ కళాశాపన, అభిషేకం, హోమంలు చేశారు హోమంలో కూర్చున్న దంపతులకు చక్రసాన్నం చేయించారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్ర పారాయణం



చేశారు, భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరాం.... జై శ్రీరాం అంటూ నినాదాలు చేయడంతో ఆలయ ప్రాంగణం మొత్తం మారుమ్రోగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు




## రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి



*నేలకొండపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త:*

తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం పైనంపల్లి గ్రామంలో ఇటీవల తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంటలను నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం వివరాలను అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞాన రత్నం, నాయకులు హనుమంతరావు, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, తంగెళ్ల సతీష్ కందరబోయిన గోపి, అల్లు భూలక్ష్మి మ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి వాసికి కేయూ నుంచి డాక్టరేట్

*కూసుమంచి, నవంబర్ 11 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండలకేంద్రానికి చెందిన గుండా సురేంద్రరెడ్డికి కాకతీయ యూనివర్సిటీ వృక్షశాస్త్రంలో గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. సురేంద్రరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎథ్నోమెడిసినల్ ప్లాంట్లపై ఇన్వివో , ఇన్విట్రో అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పరిశీలకులు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. సురేంద్ర రెడ్డి ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. సురేంద్ర రెడ్డి ప్రాథమిక, ఉన్నత విద్య కూసుమంచి ఉన్నత పాఠశాలలో కొనసాగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివినా కూడా అద్భుతాలు సృష్టించవచ్చు అని నిరూపించారు. క్రమశిక్షణ, పట్టుదలలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరవచ్చునని తెలిపారు. డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి వెంకటసాయి

*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*



అండర్19 రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు బోదులబండ గ్రామంకు చెందిన విద్యార్థి గండారపు వెంకటసాయి ఎంపికైయ్యారు. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన గండారపు వెంకటసాయి అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి లో జరిగిన పోటీలలో ప్రతిభ చూపారు. ఆరు కిలోమీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో రెండు రజిత పథకాలను గెలుచుకున్నాడు. హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి వెంకటసాయి ఎంపికయ్యాడు. ఈ మేరకు విద్యార్థి గండారపు వెంకటసాయిని స్థానికులు గుండు మహేష్, అనంతు రవి. కాసాని విగ్నేష్, చింతలపాటి లెనిన్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకము..

*హుజూర్ నగర్ రూరల్, నవంబర్11,ప్రభాతవా*

మ్తండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామి వారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు

# విద్యతోనే పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 11, ప్రభాతవార్త:**

విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మోలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు.

వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఐడిఓసిలో అబుల్ కలామ్ ఆజాద్ జయంతి

**నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, నవంబర్ 11 ప్రభాతవార్త:**

భారత రత్న, భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ జీవితంలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మోలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి, మైనార్టీల సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి హాజరై మోలానా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మోలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు అపారమని అన్నారు. ఆయన భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా విధానానికి పునాది వేయడంతో పాటు పేద, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యకు మార్గం చూపారని వివరించారు. మోలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, రచయిత, విద్యావేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం నేటికీ విద్యావేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అర్హులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాన్ని అభివృద్ధి దిశగా నడిపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే, దానికి పునాది మోలానా అబుల్ కలామ్ ఆజాద్ చూపిన విద్యా దార్శనికతేనని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు, బీసీ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి ౣ, ఐడిఓసి అధికారులు, సిబ్బంది మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

**జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**
**ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన డి ఈ ఓ చైతన్య జైని**



**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 11, ప్రభాతవార్త:**

ఉత్తమ ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం అని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలనిజిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని అన్నారు. 2025 లో నూతనముగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు 2025 వేసవికాలంలో జరిగిన శిక్షణకు హాజరుకాని ఉపాధ్యాయులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రెండు సెంటర్స్ లలో మంగళవారం ప్రారంభం అయింది. ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్) శిక్షణ తరగతులను పరిశీలించిన తర్వాత జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పదోన్నతి పొంది ఉన్నత పాఠశాలలకు వచ్చిన తర్వాత 6 నుంచి 10వ తరగతి పాఠ్యపుస్తకాలు, పాఠ్యపుస్తకాల నేపథ్యంపై అవగాహన పొందుతూ వాటిలో ఉన్నటువంటి కృత్యాల ఆధారంగా, ఎలా కృత్యాధార బోధన చేయాలో రిసోర్స్ పర్సన్లు తగిన రీతిలో మెళకువలు వివరించారు. శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులను పరిశీలించిన తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారిని చైతన్యజైని మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అభ్యసన ఫలితాలను సాధించడంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఉన్నత పాఠశాలలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విధను అందించడంలో, అభ్యసన ఫలితాలను సాధించడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందని శిక్షణ పొందిన టీచర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామకృష్ణ ,ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయ శిక్షణార్థులు, రిసోర్స్ పర్సన్లు , డైట్ కాలేజీ సెంటర్ ఇన్చార్జి శ్రీనివాసరావు శాంతినగర్ స్కూల్ సెంటర్ ఇన్చార్జ్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**గంజాయి రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 11 ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మి ౣదేవిపల్లి, ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ... చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా,వారికి అవగాహన కల్పించడం, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ, విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే పీడియాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎస్పీ జెండాను ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు. 1000 మందికి పైగా ఈ ర్యాలీలో స్థానికులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, లక్ష్మీ ౣదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్సై రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.